తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 301 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం ఫిబ్రవరి 08, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



- పార్టీ ఎప్పుడు ఏది చేయాలో అధిష్టానం నిర్ణయిస్తుంది
- ఇక్కడ తన ప్రమేయం ఏదీ ఉండదన్న సిఎం రేవంత్

# మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్టానం అభీష్టమే...

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):**రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు ఉండాలి.. కొత్త మంత్రులుగా ఎవరు ప్రమాణం చేస్తారు అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తుందని.. ఇందులో నా జోక్యం ఏమీ లేదని స్పష్టం చేశారాయన. ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే విషయంలోనూ స్పందించారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని వెల్లడించారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నానని.. పార్టీలో జరిగే ప్రతి విషయం అధిష్టానానికి తెలుసు అన్నారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోరలేదని వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం ఏంటో తెలియని వాళ్లే.. ఏదేదో మాట్లాడుతున్నారని వివరించారాయన. పని చేసుకుంటూ పోవటమే నాకు తెలుసు అని.. ప్రతి విషయానికి వివరణ ఇచ్చుకుంటూ వెళ్లను అంటూ స్పందించారాయన. తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని వివరాలు 2లో

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

- పక్కాగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- ఆప్ నేత కేజ్రీవాల్ ఆరోపణలపై రంగంలోకి ఎసిబి
- ఎసిబి రాకను అడ్డుకున్న ఆప్ నేతలు




**న్యూఢిల్లీ,07(తెలంగాణ తెలుగు):** దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ముందు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు భాజపా ఎరవేస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశించారు. దీంతో తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ బృందం ఆప్ అధినేతకు లీగల్ నోటీసు పంపించింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని అందులో పేర్కొంది. ఎన్నికల ఫలితాలకు ముందు రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ నెల 5న ఢిల్లీ ఎన్నికలు జరగగా 8న శనివారం ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఇందుకు ఇసి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 70 స్థానాలు ఉన్న అసెంబ్లీలో బిజెపి, ఆప్ మధ్య పోటాపోటీ జరిగింది. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ బిజెపికి అనుకూలంగా ఉన్నాయని వెల్లడించాయి ఈ క్రమంలో పార్టీ మారేందుకు 16 మంది ఆప్ అభ్యర్థులకు భాజపా లంచాలు ఇవ్వజూపిందంటూ కేజ్రీవాల్ ఎక్స్‌లో చేసిన పోస్టును ప్రస్తావిస్తూ.. ఆ ట్వీట్ చేసింది మీరేనా? అని నిర్ధరించాలని ఏసీబీ పేర్కొంది. ఆ ఆరోపణలకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరింది. ఫోన్ కాల్ అందుకున్న ఆ 16మంది అభ్యర్థులు ఎవరు? వారికి వచ్చిన నంబర్లు, సంబంధిత సమాచారాన్ని అందించాలని తెలిపింది. దీంతోపాటు దిల్లీ ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన వివరాలు 2లో

# నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

☛దేశానికి వెన్నెముకలాంటి రైతుకే భరోసా కరువు☛పార్టీ ఫిరాయింపులపై సుప్రీం మొట్టికాయలు☛తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం☛విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,07(తెలంగాణ తెలుగు):**నమ్మినందుకు ప్రజలను, రైతులను తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇప్పటి వరకు 420 మంది రైతన్నల బలవన్మరణం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశానికే వెన్నుముకైన రైతులకు... కుటిల కాంగ్రెస్ పాలనలో వరుస వెన్నుపోట్లు పొడుస్తున్నారని, ఓట్లనాడిచ్చిన హామీలకు లెక్కలేనన్ని తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పంజాబ్‌నే తలదన్నే స్థాయికి తెలంగాణను తీసుకువస్తే.. ఇప్పుడు పెట్టుబడికి పత్తాలేదు.. వివరాలు 2లో

# ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో రెండో స్థానంలో భారత్

☛బొగ్గు ద్వారానే 74 శాతం విద్యుదుత్పత్తి: కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



**న్యూఢిల్లీ, 07(తెలంగాణ తెలుగు):** ప్రపంచంలోనే బొగ్గు ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి వెల్లడించారు. బొగ్గు నిల్వల్లో ప్రపంచంలోనే 5వ స్థానంలో భారత్ ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద బొగ్గు వినియోగదారుగా భారతదేశం నిలిచిందని అన్నారు. కేంద్ర బొగ్గు శాఖ పురోగతిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు కీలక అంశాలను వివరించారు. 2047 వికసిత భారతఖ లక్ష్యాల్లో బొగ్గు రంగం చాలా కీలక పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉండగా, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బొగ్గు గని గెవరా మన దేశంలోనే ఉందని స్పష్టం చేశారు. కోలిండియా బొగ్గు మంత్రిత్వ శాఖ చాలా కీలకమైన విభాగమని తెలిపారు. ఈ ఏడాది కోలిండియా స్వర్ణజయంతి ఉత్సవాలు జరుపుకుంటోందని తెలిపారు. కోలిండియా ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని అన్నారు. పవర్, స్టీల్, సిమెంట్, అల్యూమినియం, ఫెర్టిలైజర్, వివరాలు 2లో



# డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు అవకాశాలు

☛ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** తెలంగాణలో డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు పలు సంస్థలు ముందు కొచ్చాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 500 ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సెంటిలియాన్, హెచ్‌పీ రోబోటిక్స్ సంస్థల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపన, పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి నమ్మకం కలిగించే విధంగా పారిశ్రామిక విధానాలు రూపొందిస్తు న్నామన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకూ పరిశ్రమలు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

# ఓటర్లలో జాబితాలో అవకతవకలు

- ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ : రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, 07(తెలంగాణ తెలుగు):** ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓటు కోసం నమోదుచేసుకున్న వారిసంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల సంఘం చూపిస్తోందన్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(ఉద్ధవ్) పార్టీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువుగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం వివరాలు 2లో

# మహాశివరాత్రికి శ్రీశైలం ముస్తాబు

- ఏర్పాటు పూర్తి చేస్తున్న అధికారులు



**హైదరాబాద్, 07(తెలంగాణ తెలుగు):** మహాశివరాత్రికి శ్రీశైలం అవుతోంది. ప్రతీ ఏటా శివరాత్రి వేళ శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సైతం ఈ మేరకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్య లో భక్తులు తరలి వస్తారనే అంచనాలతో ఏర్పాట్ల పైన అధికారులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. 19 నుంచి మార్చి1 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, వివరాలు 2లో



# పోలీసు విచారణకు హాజరైన వర్మ

**అమరావతి,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ పోలీసు విచారణకు హాజరయ్యారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో వర్మపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీంతో టీడీపీ మండల కార్యదర్శి రామలింగం వర్మపై ఒంగోలు జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు గత ఏడాది నవంబర్ 10న వర్మపై కేసు నమోదైంది. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు హాజరుకావాలని ఆర్జీవీకి పలుమార్లు నోటీసులు పంపారు. అయితే, తనపై నమోదైన కేసు కొట్టేయాలని వర్మ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇటీవల ఫిబ్రవరి 4న విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే, ఈనెల 7న విచారణకు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వాలని ఆర్జీవీ కోరారు. వివరాలు 2లో



# మీ సేవ కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులకు ధరఖాస్తులకు అవకాశం

**హైదరాబాద్,ఫిబ్రవరి 07 (తెలంగాణ తెలుగు):** రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు(ఆహార భద్రత కార్డులు) కావాల్సిన వారు మీ సేవా కేంద్రాలలో ధరఖాస్తులు చేసుకోవచ్చని పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. ఇప్పటికే రేషన్ కార్డులు కలిగి ఉన్న వారు తమ రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు, అక్షర దోషాలు వంటి వాటిని సరిచేసుకునే సదుపాయాన్ని కూడా పొందవచ్చని పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్ తెలిపారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులైన పేదలు ఎప్పుడైనా మీ సేవా కేంద్రాల ద్వారా తమవద్ద ఉన్న పత్రాలతో ధరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరించాలని హెచ్చరించింది. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎరవేసి, తమ పార్టీని అస్థిరపరచేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని అరవింద్ కేజీవ్రాల్ ఇటీవల ఆరోపించారు. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా.. ఏసీబీ విచారణకు ఆదేశించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన అవినీతి నిరోధక శాఖ అధికారుల బృందం.. ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న కేజీవ్రాల్ నివాసానికి వెళ్లింది. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించిన ఆప్ నేతలు.. ఏసీబీ అధికారులను లోపలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఎటువంటి లీగల్ నోటీసులు లేకుండా అధికారులు వచ్చారని, గంటన్నర తర్వాత నోటీసులు అందించారని ఆప్ లీగల్ సెల్ అధ్యక్షుడు సంజీవ్ నాసియార్ పేర్కొన్నారు. భాజపాతో కలిసి ఎల్జీ ఈ డ్రామా నడిపిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, కేజీవ్రాల్ ఆరోపణలు సరైనవేనని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ స్పష్టం చేశారు. 16మంది కంటే ఎక్కువ మందిని ఆప్ నుంచి దూరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

## లగచర్లలో మళ్లీ ఉద్రిక్తత

**దుద్యాల,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అధికారుల భూసర్వే నిర్వహించారు. లగ చర్లలో 200 మంది పోలీసులతో బందోబస్తుతో భూసర్వే చేప ట్టారు. భూసర్వే చేయొద్దని రోటీబాండ తండాలో గ్రామస్థులు, స్థానికులు నిరసన తెలిపారు. నవంబర్ 11న లగచర్లలో ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణపై రైతుల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు వెళ్లిన వికారాబాద్ కలెక్టర్ పై అక్కడి రైతులు, ప్రజలు దాడి చేసిన విషయం తెలిసిందే. లగచర్లతో పాటు హకీంపేట, పోలేపల్లిలో ఫార్మా విలేజీల కోసం 1,358 ఎకరాల భూసేకరణ ప్రతిపాదనలను ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. లగచర్లలో అధికారులపై జరిగిన దాడి కేసులో గ్రామస్థులను అరెస్టు చేసిన విషయం విధితమే.

## పిసిసి కార్యవర్గంపై అధిష్టానం కసరత్తు

### - నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు ఉండే ఛాన్స్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):**పీసీసీ కార్యవర్గ విస్తరణపై ఢిల్లీలో ముమ్మర కసరత్తు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఈ సారి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించనున్నారు. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని ఈ నియామకాలు పూర్తి చేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు సమాచారం. పీసీసీ చీఫ్ గా బీసీ వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్ కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీ వర్గాలకు కేటాయించనున్నారు. ఆయా వర్గాలకు చెందిన నలుగురు నేతలను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమిస్తారని సమాచారం అందుతోంది. ఉపాధ్యక్షులపైనా చర్చ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల బీసీ కులగణన లెక్కలను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పీసీసీ కార్యవర్గంలో బీసీలకు 50 నుంచి 60 శాతం పదవులు కేటాయించనున్నట్టు ప్రకటించారు. దీంతో సారి బీసీలకు పీసీసీలో ఎక్కువగా పదవులు వచ్చే అవకాశం ఉందని సమాచారం. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు పలువురు రేసులో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గం కోటాలో మాదిగ కులానికి అడ్లూరి లక్ష్మణ్‌కు ఈ పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే విధంగా ఓసీ కోటాలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. మైనార్టీ వర్గం నుంచి భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్, నాంపల్లి నుంచి పోటీ చేసిన ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలో ఉన్నాయని సమాచారం. ఎస్టీలకు సంబంధించిన వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు ఈసారి లంబాడా కమ్యూనిటీకి కేటాయించే చాన్స్ ఉంది. బెల్లయ్య నాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

## కొత్త ఐటి బిల్లుకు క్యాబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ,07(తెలంగాణ తెలుగు):** కేంద్ర మంత్రివర్గం ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను (ఐటి) చట్టం స్థానంలో కొత్త ఐటి బిల్లును ఆమోదించిందని అభిజ్ఞ వర్గాలు వెల్లడిం చాయి. ప్రత్యక్ష పన్ను అవగాహనను కొత్త బిల్లు సులభతరం చేస్తుంది. కొత్త పన్ను భారాన్ని దేనినీ ఇది మోపదు. దీనిలో నిబంధనలు, వివరణలు, లేదా సుదీర్ఘ వాక్యాలు ఉండవు. మోడీ అధ్యక్ష తన సమావేశమైన మంత్రివర్గం కొత్త ఐటి బిల్లును ఆమోదించిందని ఆ వర్గాలు తెలియజేశాయి.కొత్త ఐటి బిల్లును వచ్చే వారం పార్ల మెంట్‌లో ప్రవేశపెట్టనున్నట్లు, దీనిని ఆర్థిక శాఖ పార్లమెంటరీ స్థాయిసంఘానికిపంపనున్నట్లుఆ వర్గాలు తెలిపాయి.

## పోలీసు విచారణకు హాజరైన వర్మ

(మొదటి పేజీ తరువాయి)

విచారణకు రావాలని అధికారులు పలుమార్లు నోటీసు ఇచ్చినా పోలీసుల విచారణకు డుమ్మా కొడుతూ వచ్చిన ఆర్జీవీ నేడు పోలీసుల విచారణకు హాజరయ్యారు. న్యాయవాది సమక్షంలో అధికారులు ఆయనను విచారిస్తున్నారు.

## మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్టానం అభీష్టమే...

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాహుల్ ఇంటర్వ్యూ కోరలేదని కూడా అన్నారు. అయితే పిసిసి కూర్పు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అన్నారు. 'మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు అని అన్నారు.. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు. బీసీలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సీఎం వివరించారు.

## ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో రెండో స్థానంలో భారత్

(మొదటి పేజీ తరువాయి)

భారీ పరిశ్రమలు వంటి రంగాల్లో బొగ్గు కీలకమైన అంశమని తెలిపారు.**బొగ్గు ద్వారానే 74 శాతం విద్యుదుత్పత్తి...** భారతదేశంలో బొగ్గు ద్వారానే 74 శాతం విద్యుదుత్పత్తి జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రానున్న దశాబ్దాల్లోనూ బొగ్గు ఒక కీలకమైన ఇంధనంగా ప్రత్యేక తను సంతరించుకుంటుందపి వివరిం చారు. విద్యుత్ ఉత్పత్తి చేసే బొగ్గును నల్ల బంగారమని, కుకింగ్ కోల్‌ను బ్లాక్ డైమండ్ అని పిలుస్తారని తెలిపారు. దేశంలో వివిధ రంగాలకు బొగ్గు అత్యంత అవసరమైన ఇంధనమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో 2014లో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ రంగాల్లో సంస్కరణలు వచ్చాయని తెలిపారు. బొగ్గు రంగంలోనూ మౌలికమార్పులు, విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు తెలిపారు.కోల్ బ్లాక్స్ వేలం విషయంలో పారదర్శకంగా వ్యవహరించామని అన్నారు. ఇప్పటివరకు 10 విడతల పాటు పారదర్శక వేలం పూర్తయి 184 బ్లాక్స్ వేల నిర్వహించినట్లు పేర్కొన్నారు. కమర్షియల్ కోల్ మైనింగ్, కోల్ గ్యాసిఫికేషన్, టెక్నాలజీ వంటి వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. భారత బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవసరం మేరకు నిర్ణయాలు తీసుకుని పారదర్శకంగా వాటిని అమలు చేయడం వల్లే ఉత్పత్తి పెరిగిందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 2023-.24లో 998 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని చెబుతూ 2014లో ఇది కేవలం 609 కోట్ల బొగ్గు ఉత్పత్తి మాత్రమే జరిగిందని గుర్తు చేశారు. బొగ్గు రంగంలో ప్రైవేట్ రంగం భాగస్వామ్యం పెరిగిన తర్వాత మరింత పోటీ పెరిగిందని స్పష్టం చేశారు.

## నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

దిగుబడికి దిక్కులేదంటూ ఆయన విమర్శించారు. రుణమాఫీని ఆగంచేసి.. పెట్టుబడి సాయానికి పాతరేసి.. ముంచేరోజులు తేవడంవల్లే ఈ అనర్థాలని కేటీఆర్ అన్నారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే.. మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందన్నారు. మళ్లీ మరణమృదంగం మోగుతోందని.. ఈ ప్రభుత్వానికి చేతనైతే.. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చాలని.. అన్నదాతల ఆత్మహత్యల పరంపరను ఆపాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవుతున్న జాతీయ రహదారి 365-బీని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై బీఆర్ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు. కేంద్రమంత్రులను కలిసిన బీఆర్ఎస్ బృందంలో ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సంజయ్ కుమార్ తదితరులున్నారు. రాష్ట్ర సచివాలయంలోనే కాక గ్రామ సచివా లయాల్లో కూడా పాలన పడకేసిందని, ప్రజల కష్టాలు తీరేదె లాగంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పల్లె ప్రజలకు కష్టాలు తెచ్చిందన్నారు. సీఎం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడాలని, గ్రామాల్లో సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.

## మళ్లీ దూకుడుపెంచిన హైడ్రా



**హైదరాబాద్,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహ నాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లె యినర్‌నూ పట్టుకున్నారు. అలాగే కూకట్ పల్లి నిజాంపేట మెయిన్ రోడ్డులో.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్ర మించి కట్టిన నిర్మాణాలను జేసీబీలతో హైడ్రా అధికారులు కూల్చివేశారు. నిజాంపేట హోలిస్టిక్ ఆస్పత్రి వెనక భాగంలో ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం చుట్టుపక్కల వాళ్లు పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారు. ప్రహరీగోడలు కట్టేశారు. కొన్నేళ్లుగా ఈ విషయంపై ఆర్మీ ఉద్యోగి పోరాటం చేస్తున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో ఆర్మీ ఉద్యోగి ఆధారాలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని నిర్ధారించి.. గురువారం జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆర్మీ ఉద్యోగికి స్థలాన్ని అప్పగించారు.

## ప్రధాని మోడీతో అక్కినేని ఫ్యామిలీ..

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** ప్రధాని నరేంద్ర మోడీని అక్కినేని ఫ్యామిలీ మర్యాదపూర్వకంగా కలిసింది. శుక్రవారం పార్లమెంట్‌లో కింగ్ నాగార్జున దంపతులు, నాగ చైతన్య దంపతులతోపాటు అక్కినేని కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రధానిని కలిశారు.ఈ సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావు జీవిత చరిత్రను ప్రధాని చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రస్తుతం మోడీని కలిసిన అక్కినేని ఫ్యామిలీ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా, ఇటీవల 'మన్ కీ బాత్' కార్యక్రమంలో లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రధాని మోదీ ప్రస్తావించిన సంగతి తెలిసిందే.



## ప్రధాని మోడీ.. ఫ్రాన్స్, అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. ఫ్రాన్స్, అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు అయ్యింది. ఈ నెల 10 నుంచి 12 వరకు ప్రధాని మోదీ ఫ్రాన్స్‌లో పర్యటిస్తారని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి మోడీ అధ్యక్షత వహించనున్నట్లు చెప్పారు.కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించనున్నారని..అనంతరం, అక్కడి నుంచి అమెరికా పర్యటనకు ప్రధాని వెళ్లనున్నట్లు తెలిపారు, ఈ నెల 12, 13 తేదీల్లో అమెరికా పర్యటిస్తారని.. అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోడీ భేటీ కానున్నారని వెల్లడించారు. రెండవ సారి అమెరికా ప్రెసిడెంట్ గా ఇటీవలవ బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. అమెరికా పర్యటనకు ప్రధాని మోడీని ఆహ్వానించిన సంగతి తెలిసిందే.

## ఓటర్లలో జాబితాలో అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాత భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరగ్గా.. ఈ ఐదు నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోద య్యార న్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా.. కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధి కంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా కూటమిని ఓడించడానికి బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిందన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా మహారాష్ట్రలో ఎన్నికల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ఒకరోజు ముందు రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతోంది. ఇండియా కూటమి ఆరోపణలపై బీజేపీ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

## మహాశివరాత్రికి శ్రీశైలం ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ టూరిజం శ్రీశైలం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేస్తోంది. ఈ నెల 26న మహా శివరాత్రి. ప్రముఖ క్షేత్ర శ్రీశైలంలో ఈ నెల 19 నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీశైలానికి తరలి రానున్నారు. దీంతో, భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక.. తెలంగాణ టూరిజం శాఖ తాజాగా శ్రీశైలం వంటి ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది. రెండు రోజుల పాటు సాగే యాత్ర కోసం పెద్దలకు రూ 2,999 తో, అదే విధంగా పెద్దలకు రూ 2,392 విలువ చేసే ప్యాకేజీలను వెల్లడించింది. శ్రీశైలం యాత్ర ప్రత్యేకంగా రెండు బస్సులను కేటాయించారు. వాటిలో ఒక ఏసీ బస్సు కూడా ఉంది. నాన్-ఏసీ బస్సు ప్యాకేజీ ధరలను ప్రకటించారు. నాన్ ఏసీలో పెద్దలకు రూ 2 వేలు, పిల్లలకు రూ 1,600 గా ఖరారు చేసారు. రెండు రోజులు వసతి సౌకర్యం కల్పించారు. ఉదయం 8:30 గంటలకు టూరిస్ట్ భవన్ నుండి ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది. టూర్ లో భాగంగా మధ్యలో సాక్షి గణపతి ఆలయాన్ని సందర్శించవచ్చు. వారిని నేరుగా హోటల్‌కు తీసుకెళ్తారు. శ్రీశైల దర్శనం రెండవ రోజు సాయంత్రం లేదా తెల్లవారుజామున చేసుకునే విధంగా ప్లాన్ చేసారు. రోప్‌వే (పాతాళ-గంగా), ఫలధార, పంచధార, శిఖర, చివరకు ప్రతిష్టాత్మకమైన శ్రీశైలం ఆనకట్టను సందర్శనకు అవకాశం కల్పించనున్నారు. సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం ఉంటుంది.



## ఘనంగా భద్రకాళి వీరభద్ర స్వామి రథోత్సవం

**పత్తికొండ ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హెూసూరు గ్రామంలో వెలసిన శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం రథోత్సవం సందర్భంగా ఆలయంలో భక్తులు భారీగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో స్వామివారి రథోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.రథోత్సవంలో ఎలాంటి పంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## వైయస్సార్ పార్టీ మండల నూతన కన్వీనర్‌గా పాటిల్ బ్రహ్మానంద రెడ్డి



**కనేకల్ ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** కనేకల్ మండల పరిధిలో ఉన్న మాల్యం గ్రామంలో శుక్రవారం సాయంకాలం రోజున నూతనంగా ఎన్నికైన వైఎస్ఆర్సిపి కనేకల్ మండలం కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డిని మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్ పార్టీ నాయకులు కలిసి సన్మానించడం జరిగింది.ఇందులో అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి . పార్టీఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న ,మండల ఉపాధ్యక్షులు వేమన్న,మహేష్,గోవిందా,హల్లి నాగరాజు, గోవిందా, రామన్న,మారంపల్లి తిమ్మప్ప ,నాగరాజు,గోవిందా,మారెన్న ,చంద్ర ,మారెంపల్లి హనుమంతు,ఇంకా నియోజకవర్గ టి యు సి అధ్యక్షులు డి.శ్రీనివాసులు అందరూ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు కచ్చితంగా యూనిఫామ్ ధరించాలి



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** ఆటో డ్రైవర్లు కచ్చితంగా యూనిఫారం ధరించాలని ట్రాఫిక్ సిఐ దేవకుమార్ తెలిపారు.శుక్రవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు డిఎస్పి భావన ఆదేశానుసారం పట్టణంలోని ఆటో డ్రైవర్లకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు కచ్చితంగా యూనిఫామ్ ధరించాలని,ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలని సూచించారు.స్థానిక పాత బస్టాండు వద్ద ప్రయాణికులకు ఆటంకం కలిగించకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, పెట్రోల్ బంక్ వద్ద ఆర్టీసీ బస్సులకు ప్రయాణికులకు,ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా అర్.రామాంజినేయులు



**బొమ్మనహల్ ఫిబ్రవరి 07( తెలంగాణ తెలుగు):** రాయ దుర్గం నియోజకవర్గం, బొమ్మన హల్ మండలం,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,మండల కన్వీనర్ గా,ఆర్. రామాంజనేయులు నియమితు లయ్యారు. మండల కన్వీనర్ ఆర్.రామాంజనేయులు మాట్లా డుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,వైఎస్ జగన్మోహన్ రెడ్డి,కి మరియు పదవి నాకు రావడానికి ఎంతోగా సహాయ సహకారాలు అందించిన,జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డికి,మరి రాయదుర్గం నియోజకవర్గం ఇంచార్జ్, మెట్టు గోవిందరెడ్డికి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియ ర్, నాయకులకు, కుటుంబ సభ్యులందరికి,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తానన్న ముఖ్యమంత్రి వాగ్దానం మరిచారు...

**● తెలంగాణ ఆలపడుచులకు అన్యాయం చేసే నాయకుని నమ్మకండి...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులకు తప్పుడు వాగ్దానాలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పెళ్లి చేసుకున్న వారికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి తులం బంగారం ఎక్కడ పోయిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రశ్నించారు. కూకట్పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి, బాలనగర్ మండలాల్లో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు స్థానిక కార్పొరేటర్లు కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు , సబిహ గౌసుద్దీన్, జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్ రెడ్డి, పండల సతీష్ గౌడ్, ముద్దం నర్సింహ యాదవ్ ,మహేశ్వరి శ్రీహరి, ఎమ్మార్వో తో కలిసి 290 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చి పేదింటి కుటుంబాలకు అండగా నిలిచిన నాయకుడు అని కొనియాడారు. ఎన్నికల్లో గెలవడం కోసం రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేశాడు తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమి నెరవేర్చలేదని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటుగా తులం బంగారం ఇస్తారనే ఆశతోనే ఆడపడుచులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే వారికి మొండి చేయి చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారం ఆడపడుచులకు ఇవ్వకపోతే ఊరుకోమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.

## రాందేవ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రిన మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య శిబిరం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి కూకట్పల్లి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు కూకట్పల్లి లోని రాందేవ్ ఆస్పత్రి వారు శుభవార్త తెలియజేస్తున్నారు. ఈ నెల 9 ఆదివారం ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు, జంట నగరాలలో నడుము, మరియు వెన్నుముక సమస్యల నిపుణులైన ప్రముఖులు డాక్టర్ హిమాన్షు ఆర్ ప్రసాద్ చే రాందేవరావు హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుంద నీ తెలియజేశారు. ఈ క్యాంపు నందు డాక్టర్ ను సంప్రదించి ఎక్రే మరియు బిఎండి, న్యూరోపతి టెస్ట్, సి బి పి, ఈ ఎస్ ఆర్, సి ఆర్ పి, ఎస్ ఆర్. యూరిక్, ఆసిడ్, ఎస్ ఆర్ ఆర్ ఐ టి బి12 డి, ఆర్ ఏ ఫ్యాక్టర్ డాక్టర్ సలహా మేరకు ఉచితంగా చికిత్స చేయబడును. డాక్టర్ సలహా మేరకు సిటీ స్కాన్ 2000, ఎమ్మార్పీ స్కాన్ 2000 కు చేయబడును. ఈ సదవకాశాన్ని వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న వారందరూ వినియోగించుకోవాల్సింది గా కోరుతూ ఉచిత శిబిరం నందు అనుభవ జ్ఞులైన ఫిజియోథెరఫీ డాక్టర్ పవన్ తో ఫిజియోథెరపీ చికిత్స చేయబడునని రాందేవ్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ ఎన్ యోబు తెలిపారు. బాధపడుతున్న వారికి చికిత్స కోసం రాందేవ్ రాందేవ్ రావు హాస్పిటల్ లోని డాక్టర్ హిమాన్షు ఆర్ ప్రసాద్ వైద్య పరీక్షలు చేస్తారని ఆయన తెలిపారు.


## కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా ఆడపడుచులకు చేయూత...

**● పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 50 మంది లబ్ధిదారులకు 50,05,800/-యాభై లక్షల ఐదు వేల ఎనిమిది వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినదని ,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, బ్రిక్ శ్రీనివాస్, పోతుల రాజేందర్, మారేళ్ల శ్రీనివాస్, పురెందర్ రెడ్డి, కావూరి అనిల్, ఎల్లం నాయుడు ,పోశెట్టి గౌడ్ ,శ్రీనివాస్ రెడ్డి, శ్రావణి రెడ్డి లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పలు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి నియోజకవర్గంలో పలు వివాహ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.సంగారెడ్డి PSR గార్డెన్ లో పెద్ద గొల్ల శంకరమ్మ సత్యనారాయణ కుమారుని వివాహ వేడుకల్లో అనంతరం సదాశివపేట బాలాజీ పంక్షన్ హల్ లో రామలక్ష్మి, వెంకటేశం కుమారిని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.తదనంతరం బీఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శిఖర్ నూతన గృహప్రవేశం నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం లో సంగారెడ్డి ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పాల్గొన్నారు.ఎమ్మెల్యే గారి వెంట మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి స్థానిక నాయకులు ఉన్నారు.



## గ్రామాల శుభ్రతతో రోగాలు అరికట్టవచ్చు : ఇవోపిఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి





**తెలుగు – వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం గొల్లల మామిడాడలో శు క్రవారం తెల్లవారుజామున పంచాయితీ విస్తరణాధికారి ఎంఎస్ఎన్ రెడ్డి పారిశుధ్య పనులు పర్యవేక్షించి సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు.ప్రజలంతా డస్ట్ బిన్స్ ఉపయోగించి తడి,పొడి చెత్త వేరు చేసి క్లాప్ మిత్రాలకుఅందించాని సూచించారు.దీంతో గ్రామాల పరిశుభ్రంగా మారతాయని అన్నారు. తడి చెత్త తో వర్మీ కంపోస్ట్ తయారుచేయడం వల్ల పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని ఎంఎస్ఎన్ రెడ్డి అన్నారు. పొడి చెత్త రీసైకిలింగ్ చేయడానికి అమ్మకాలు జరపవచ్చని ఇవోఆర్డి ఎమ్ఎస్ఎన్ రెడ్డి అన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ ఒక బృహత్తకరమైన ప్రణాళిక అమలు చేయబోతున్నారని తెలిపారు.ప్రతి ఇంటిలో ఒక పెద్ద డస్ట్ బిన్ మాధురి గొయ్యి తవ్వించి అందులో ఎవరికి వారు వర్మీ కంపోస్ట్ తయారు చేసుకుని ఏమాత్రం స్థలం ఉన్న అందులో కిచెన్ గార్డెన్ వేసుకుని ఈ వర్మీ కంపోస్ట్ తో ఆరోగ్యకరమైన ఆకుకూరలు, కాయగూరలు పండించుకునే విధానంగా ఇంజనీర్ అసిస్టెంట్ తో గార్డెన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని ఎం ఎస్ ఎన్ రెడ్డి చెప్పారు. తలం లేనివారు గార్డెన్ రూప్ తయారు చేసుకోవచ్చని చెప్పారు.అదే విధంగా ప్రతి గ్రామంలో దోమల నివారణ ద్వారా ఒక రోగం లేకుండా చేయవచ్చని దీనికి ప్రజలంతా సహకరించాలని ఈవోఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి కోరారు.

## ఆల్విన్ కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నాల్గవ వార్షికోత్సవ వేడుకలు...

**● ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేలు నాయకులు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నాల్గోవ వార్షికోత్సవం సందర్భంగా కార్పొరేటర్ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పాలాభిషేకము, దివ్య అలంకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యాతిధిలుగా ఎమ్మెల్యేలు అరేకపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్లు మాధవరం రంగారావు, జూపల్లి సత్యనారాయణ, నాయకులు గొట్టిముక్కల వెంగళరావు, సురభి రవీందర్ రావు, మాధవరం రాజేశ్వరరావు,నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఆలయ సిబ్బంది, సాయిబాబా భక్తులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శేర్లింగంపల్లి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు,పెండింగ్ పనులు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికా రులతో పిఎసిచైర్మన్ ఆరెకపూడి గాంధీ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్ల లలో నెలకొన్న పలు సమస్యలకు పరిష్కారాలు మరియు చేపట్టే పలు అభివృద్ధి పనుల తో ,ప్రజల ఇబ్బందులను తీర్చే విదంగా చర్యలు చేపట్టే విధంగా పలు సూచనలు ఇచ్చారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్షా నిర్వహించి చేపట్టవలసిన పనులలో జాప్యం నివారణకు చర్యల విషయమై చర్చించారు. అలాగే చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యల పై సమీక్షా సమావేశం పలు నిర్ణయాలు తీసుకున్నారు. రోడ్లు, నాలా నిర్మాణ పనులు, పార్క్ లు ఏవైతే పెండింగ్ లో ఉన్నవో వాటిని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను వెంటనే పనులు చెప్పట్టాలని గాంధీ సూచనలు చేశారు.ఈ సమీక్షా సమావేశం లో జిహెచ్ఎంసి అధికారులు ఎస్ ఈ శంకర్ నాయక్, ఈ ఈ దుర్గాప్రసాద్ డి ఈ ఆనంద్, డి ఈ విశాలాక్షి, ఏ ఈ జగదీష్ , ఏఈ రషీద్, ఏఈ భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 07:** నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం మార్డి , ఫత్తేపూర్ మరియు పోమ్యానాయక్ తాండ గ్రామాలకు చెందిన దూదేకుల సానియా గారికి 15,000 రూపాయలు, భార్గవి గారికి 10,000 రూపాయలు మరియు మీరాబాయి గారికి 14,500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ సర్పంచ్ గణపతి, జనార్ధన్ సార్, సుధాకర్, వెంకట్ నాయక్, పర్లాల్, రామ్ సింగ్ తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్‌ను 11% అడగకుండా వీసి, 50 లక్షలు అడుక్కున్నాడు: డాక్టర్ పిడమర్తి రవి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మందకృష్ణ మాదిగ వర్గీకరణ చేయమని మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కావాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడగకుండా ఓయూకు వీసి, ఎమ్మార్పీఎస్ కార్యకర్తల కోసం 50 లక్షల రూపాయలు మందకృష్ణ మాదిగ అడిగాడని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శుక్రవారం వివేకానంద నగర్ కాలనీ కూకట్పల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వర్గీకరణ ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మాదిగ యూత్ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిరుమర్తి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ జేఏసీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మందకృష్ణ మాదిగ కు దామోదర రాజనర్సింహ 30 లక్షల రూపాయలు ఇచ్చాడని 20 లక్షలు ఇవ్వనందుకే దామోదర రాజనర్సింహని మంత్రివర్గం నుంచి బర్తరపు చేయాలని డిమాండ్ చేస్తున్నాడని కమిషన్ గాని పత్రిక ప్రకటనగానే సీఎంను గాని 11,12% శాతం అని చెప్పకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నాక ఇప్పుడు బిజెపి కోసం 11% అడుగుతున్నాడని 11% ఉద్యమం కేవలం పత్రిక ప్రకటనలకు మాత్రమే అంకితం అని ఆ తర్వాత బిజెపి పార్టీ




బలోపేతం కోసం రాజ్యసభ పదవి కోసం మాత్రమే పని చేస్తాడని మాదిగల కోసం పనిచేయడం కృష్ణ మాదిగకు అలవాటు లేదని అన్నారు.సుప్రీంకోర్టు తీర్పు వస్తేనే విజయోత్సవ ర్యాలీ చేసుకున్న ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు పరుస్తూ అసెంబ్లీలో ప్రకటన చేసిన గాని ఎందుకు సంబరాలు చేసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును భారత దేశంలో మొట్టమొదటిసారి ఇంప్లిమెంట్ చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉందని ఆ ఘనత సాధించిన మాదిగ పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ సందర్భంగా చిరుమర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థి జేఏసీ చైర్మన్గా ఉన్న డాక్టర్ పిడమర్తి రవి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని విజయతీరాలకు ఇచ్చేచ్చారని అదే ఉద్యమస్ఫూర్తితో రాష్ట్రంలో మూడు దశాబ్దాలకు పైన ఉద్యమిస్తున్న మాదిగలకు పది సంవత్సరాలుగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలి , జిల్లాల వారిగా వర్గీకరణ చేయాలి తెలంగాణ రాష్ట్రంలో అనే నినాదంతో ముందుకు నడుస్తూ అభివృద్ధికరణ తెలంగాణ ప్రభుత్వం ఆమోదించడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి పిడమర్తి రవి అని అన్నారు. విమర్శ రవన్నకి మాదిగల తరపున ఉద్యమాభి వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, రింగు రాంబాబు జోగు గణేష్ మీసాల మహేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



## శిల్పారామంలో అలరించిన ఒడిసి నృత్య ప్రదర్శన

**శేర్లింగంపల్లి ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** శిల్పారామం మాదాపూర్ లో స్వాభిమాన్ ఒడియా ఉమెన్స్ వరల్డ్ సంయుక్త నిర్వహణలో మూడు రోజుల ఒడియా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ ఫెస్టివల్ ఏర్పాటుచేయడం జరిగింది.బీపీ ఆచార్య ఐఏఎస్,డి కె మొహంతి,మాజీ డైరెక్టర్ ఎన్ఎండిసి,గగన్ బిహారి రౌత్ సీనియర్ సైంటిస్ట్ అటామిక్ ఎనర్జీ, అనిల్ ప్రధాన,అండ్ రీనా దాస్ విచ్చేసి ఒడియా ఉత్సవాలను ప్రారంభించారు.ఈ ఉత్సవం లో ముప్పై ఒడియా చేనేత హస్తకళా ఉత్పత్తులు ఉన్నాయి లేఖ,సింఘా కామ,డోక్రా,ఆర్ట్,పిపీలి అప్లిక్యూ వర్క్, సంబల్పూరి,కోటపాడు,టుస్సార్ చీరలు మొదలైనవి అందుబాటులో ఉన్నాయి.రసగుల్లా అలూదుమ్,మొదలైన వంటకాలు,సమస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దేబస్రి పట్నాయక్ బృందం ఒడిసి నృత్య ప్రదర్శన ఒడియా పాటలు,నృత్యాలతో కళాకారులూ ఎంతగానో అలరించారు.

## పలు వివాహ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బిజీ బిజీ



**ఆలూరు ఆస్పరి ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** ఆలూరు ఎమ్మెల్యే బి. విరూపాక్షి శుక్రవారం పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీబిజీగా కనిపించారు.ఆస్పరి మండలంలో, జోహలహాపురంలో వైస్సార్సీపీ నాయకుడు చిన్న చెల్లెలు,వైస్సార్సీపీ మండల కన్వీనర్ బసవరాజు బంధువులు పత్తికొండలో పెళ్లి ,అట్టేకల్ వైస్సార్సీపీ నాయకుడు శ్రీను పెళ్లి ,కారుమంచి వైస్సార్సీపీ ఎంపీటీసీ రాజన్న గౌడ్ అన్న కుమారుడు పెళ్లి,పుట్టుకలమర్రి వైస్సార్సీపీ నాయకుడు నాగేంద్ర కుమారుడు పెళ్లి,పలుకురుబండ వైస్సార్సీపీ యువ నాయకుడు కన్న అక్క కుమారుడి పెళ్లి లకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేను పెద్దలు పూలమాలలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్,పార్టీ అనుబంధ విభాగల సభ్యులు,సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## జండా ఆవిష్కరణ ఉల్లంఘనా చర్యలు తీసుకోండి

- నాడు ఎంపీ తలారి రంగయ్య
- నేడు ఇద్దరూ రెవెన్యూ అధికారులు



**ఉరవకొండ ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇద్దరు రెవెన్యూ అధికారులు చెప్పులు ధరించి జండా ఆవిష్కరణ ఉల్లంఘనా చర్యలకు పాల్పడ్డారు.జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంలో చెప్పులు బూట్లు ధరించకూడదని కనీసం నియమ నిబంధనలకు వారు తూట్లు పొడిచి అగౌరవానికి పాల్పడ్డారు. అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.తాసిల్దార్ జెండా ఆవిష్కరణ చేశారు.ఆవిష్కరణ సందర్భంగా ఆయన బూట్లు విడిచి జెండా ఆవిష్కరించగా,కిందిస్థాయి ఇద్దరు అధికారులు మాత్రం చెప్పులు బూట్లు వేసుకుని పాల్గొన్నారు.గతంలో అనంతపురం ఎంపీ తలారి రంగయ్య ఆగస్టు 15న జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తన గుండెల మీద జాతీయ జెండాను తిరగేసి ధరించినప్పుడు మన జన ప్రగతి ఖండించింది.అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఎగరవేసే సమయంలో ఆవిష్కరించే సమయంలో చెప్పులు బూట్లు ధరించకూడదని కనీస నియమాన్ని ఉల్లంఘించిన రెవిన్యూ అధికారులపై ఉల్లంఘనా చర్యలు చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టి దేశభక్తిని చాటుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా మాహా శివుని పడిపూజ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేటలో జ్యోతిర్లింగం మహాదేవునికి ఘనంగా మహా పడిపూజ..... హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమశ్శివాయ అంటున్న శివ స్వాముల భక్తి పారవశ్యంలో కాళికాదేవి మందిర ప్రాంతమంతా మారుబోగింది. సదాశివపేటలోని శ్రీ కాళికాదేవి మందిరంలో శుక్రవారం నాడు రమేష్ గురుస్వామి సమక్షంలో ఘనంగా జ్యోతిర్లింగ మహాపడిపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు బసవరాజు పూజారి ఆధ్వర్యంలో రమేష్ గురుస్వామి దంపతుల చేత ఆ మహాదేవునికి పూజా కార్యక్రమం గావించారు. సుమారు 200 మందికి పైగా శివస్వాములు ఈ మహా కార్యక్రమంలో పాల్గొని భజనలు సంకీర్తనలతో ఆ మహాదేవుని కొనియాడారు. నిరంతరం శివ నామ స్మరణలో ఉండే రమేష్ గురుస్వామి మాట్లాడుతూ ఇది 12వ జ్యోతిర్లింగ మహా పడిపూజ అని ఈ మహా కార్యక్రమానికి వచ్చిన భక్తులందరికీ ఆ పరమశివుడి కటాక్షం తప్పక ఉంటుందని అన్నారు. శివదీక్ష 41 రోజులపాటు చేస్తూ రోజు ఆ నీలకంటుడికి అభిషేకం చేయడంలో ఎంతో తృప్తి ఉంటుందని అన్నారు . ఈ మహా కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కుమారుడు చింతా సాయినాథ్ హాజరైనారు. మహా పడిపూజ అనంతరం భక్తులకు అన్నప్రసాదం గా వించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ గురుస్వామి బృందం, బసవరాజు గురుస్వామి బృందం, శంకర్ గురు స్వామి బృందం, ఈశ్వర మార్కండేయ మందిరం శివ స్వాములు, చుట్టుపక్కల గ్రామాల లో ఉండే శివ స్వాములు అందరూ పాల్గొన్నారు.

## బేటి బచావో! బేటి పడావో! జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన కొడిమ్యాల విద్యార్థినిలు

**కొడిమ్యాల:ఫిబ్రవరి7(తెలుగు వెలుగు):** బేటి బచావో! బేటి పడావో!! క్రీడోత్సవాల సందర్భంగా నిర్వహించిన కొడిమ్యాల మండల స్థాయి కబడ్డీ,కోకో,వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ అండర్ -18 క్రీడా పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి కొడిమ్యాల మండల జట్టుకు జగిత్యాల జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయేంద్ర,ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజామల్లయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొడిమ్యాల పాఠశాలకు చెందిన విద్యార్థినులు కబడ్డీ క్రీడలో ఎం. రుచిత,కే.అనుష్క,ఎన్.ప్రవలిక, వాలీబాల్ క్రీడలో ఎం.లౌక్య,కే. అనుష్క,ఐ.అఖిల,కో-కో క్రీడలో పి.పూజ,ఎం.పల్లవి లు ఎంపికయ్యారు అథ్లెటిక్స్ రన్నింగ్ విభాగంలో ఎం.పల్లవి,ఐ.అఖిల, లాంగ్ జంప్ లో ఎం.పల్లవి, బి.ఆమనిలు ఎంపికైనట్లు వారు తెలిపారు. జగిత్యాలలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో ఈనెల 8న నిర్వహించనున్న జిల్లా స్థాయి పోటీలలో వీరు పాల్గొంటున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలను ఉపాధ్యాయ బృందం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభినందించింది.




## విగ్రహ ప్రతిష్టకు అవరోధం: మాజీ ఎమ్మెల్యే సత్తి ఆగ్రహం



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి శివారు కొత్తూరులో నిర్మించిన హిందూ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపనకు అవరోధం ఏర్పడటంతో ఇప్పుడు ఈ విషయం నియోజకవర్గం అంతా చర్చనీయాంశంగా మారింది.ఈ అంశానికి రాజకీయ రంగు పులుముకోవడంతో సర్వత్రా ఏమి జరుగుతుందో అని ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఈ వ్యవహారం త్వరలో ముగుస్తోందా మరింత రగడ జరుగుతుందా అనే ప్రశ్న ప్రజల్లో తలెత్తుతుంది.ఈ సందర్భంగా దీనిపై అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగనన్న కాలనీలో వైసిపి సానుభూతిపరుడు సత్తి గంగిరెడ్డి తన సొంత ఖర్చుతో ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు చేసుకున్న తరుణంలో ఆక్రమణ స్థలంలో అక్రమ కట్టడాలు అంటూ ప్రభుత్వ అధికారులు నోటీసులు జారీ చేసి విగ్రహ ప్రతిష్ట నిలిపి వేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. (నిన్న) శుక్రవారం జరగవలసిన విగ్రహ ప్రతిష్టకు సుమారు 6 వేల మంది భక్తులను ఆహ్వానించి భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందని ఇటువంటి సమయంలో హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా విగ్రహ ప్రతిష్ట అడ్డుకోవడం దారుణమని మాజీ ఎమ్మెల్యే సత్తి విమర్శించారు. హిందువులు ఎంతో పవిత్రంగా భావించే హిందూ దేవాలయం చుట్టూ కంచే వేసి విగ్రహ ప్రతిష్ట జరగకుండాఎప్పుడు కనీ విని ఎరగని రీతిలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే సత్తి ధ్వజమెత్తారు.సుమారు ఐదు నెలలుగా నిర్మాణం జరిగినప్పుడు అధికారులు ఏమి చేశారని అప్పుడు ఎందుకు అడ్డుకోలేదని మాజీ ఎమ్మెల్యే సత్తి సూటిగా ప్రశ్నించారు. హిందూ దేవాలయాలకు ఏమాత్రం అపచారం,డామేజ్ జరిగిన హిందుత్వ సంఘాలు స్పందించడం జరుగుతుందని ఇప్పటికే కొంతమంది స్పందించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. దురుద్దేశంతో పోలీసు బలగాలను అడ్డుపెట్టుకుని ఈ వ్యవహారం జరిపించడం సరికాదని సుమారు రూ. 20 లక్షలతో ఈ ఆలయాలను నిర్మించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఇదే విధంగా కొనసాగితే స్థానిక ప్రజల్లో ఏవిధంగా తిరుగుబాటు వస్తుందో త్వరలో మీరే చూస్తారని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా విగ్రహాలను గ్రామంలోకి తీసుకు రావడం జరిగిందని ఆ విగ్రహాలను అలా వదిలేయడం వల్ల గ్రామానికి కూడా అరిష్టమని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయిన బిజెపి నేతలు ఆలయ విగ్రహ ప్రతిష్ట నిలిపివేయడం ఏమాత్రం మంచిది కాదని ఆయన స్పష్టం చేశారు.

## జిబిఆర్ విద్యాసంస్థల పాలకమండలి సభ్యులు రామారెడ్డి మృతి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** నియోజకవర్గ కేంద్రం “అనపర్తి” జిబిఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు దివంగత గొలుగూరి బాపిరాజు కుమారుడు విద్యాసంస్థల పాలకమండలి సభ్యులు గొలుగూరి రామారెడ్డి (75) శుక్రవారం మృతి చెందారు. రామారెడ్డికి భార్య సీతా మహాలక్ష్మి, కుమార్తె విజయ, కుమారుడు బాపిరాజు ఉన్నారు. తన తండ్రి నెలకొల్పిన విద్యాసంస్థల పట్ల మక్కువతో ఎక్కువ సమయం విద్యాసంస్థల ప్రాంగణంలోనే రామారెడ్డి గడిపేవారు.రామారెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, జిబిఆర్ విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), ప్రముఖ నేత్ర వైద్యులు సత్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి (నేషనల్), తూర్పుగోదావరి జిల్లా మాజీ ప్రతిపక్ష నాయకులు సత్తి రామారెడ్డి, రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), వైసిపి అనపర్తి పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి (మురళి), జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు నల్లమిల్లి బుల్లి మోహన్ రెడ్డి, జిబిఆర్ పీజీ కోర్సులు డైరెక్టర్ బి రత్నారెడ్డి, డిగ్రీ కళాశాల డైరెక్టర్లు పాపిరెడ్డి,హరినాధ రెడ్డి, జూనియర్ కళాశాల డైరెక్టర్ ఉమా వెంకటరెడ్డి, డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ ఎన్ పి అబ్బాయి రెడ్డి, పిఆర్ఎల్ స్వామి, పాఠశాలల డీన్ హరిప్రసాద్, క్రీడా విభాగం ప్రధాన ప్రతినిధి మల్లి మహేందర్ రెడ్డి (మహింద) తదితరులు ఉన్నారు

# ఖేడ్ నియోజకవర్గానికి తీరనున్నా లోవోల్టేజ్ సమస్య

**● నాణ్యమైన విద్యుత్ అందించడానికి కృషి - నూతన విద్యుత్ లైన్, మరమ్మతులకు రూ.4.39 కోట్లు మంజూరు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 07:** నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలో లోవోల్టేజ్ సమస్య తీరనుందని శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించి నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో విద్యుత్ లైన్, విద్యుత్ తీగల మరమ్మతులకు రూ.4.39 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కంగ్టి మండలం దెగుల్ వాడి 11 కెవి సబ్ స్టేషన్ నుండి 11 గ్రామాలకు 42 కిలోమీటర్ల విద్యుత్ లైన్ కు రూ. 23 లక్షలు,కంగ్టి రూరల్ పరిధిలోని 11కెవి సబ్ స్టేషన్ నుండి 32 కిలోమీటర్ల 11 గ్రామాలకు విద్యుత్ లైన్ కు రూ.18 లక్షలు, లో వోల్టేజ్ ఉన్న రాసోల్, నాగూర్, బి తుర్కవడగామ, చౌకన్ పల్లి,బోర్గి, ఎన్కెమూరి,చాప్టా కె గ్రామాలకు రూ.18 లక్షలు, నారాయణఖేడ్ మండల పరిధిలోని హనుమంతరావుపేట్ గ్రామంలో 25 కిలో మీటర్ల లైన్ కు రూ.5 లక్షలు, లోవోల్టేజ్ ఉన్న మనూర్ మండలం బోరంచ, బాదల్గామ, తోర్నల్, ఎన్జీ హుక్రాన, బెల్లాపూర్, మైకోడ్, పులకుర్తి గ్రామాలకు రూ.21 లక్షలు, నాగల్ గిద్దా మండలం ఇరక్ పల్లి 11 కెవి సబ్ స్టేషన్ నుండి 20 తాండ లకు,5గ్రామాలకు 48 కిలోమీటర్ల లైన్ కు రూ.8 లక్షలు, నాగల్ గిద్దా మండలం పరిధిలో లోవోల్టేజ్ ఉన్న గరిడేగావ్, రామచందర్ తాండ ఎస్గి, శ్యామ తాండ, మేఘ నాయక్ తాండ, ఫత్తునాయక్ తాండ,



కొండ్యా నాయక్ తాండ కు రూ.21 లక్షలు, కల్హేర్ మండలం పరిధిలో లోవోల్టేజ్ ఉన్న కిష్టాపూర్, కల్హేర్ ఎస్సికాలోని, మాసన్ పల్లి నూతన లైన్ కు రూ.9 లక్షలు, నారాయణఖేడ్ మండల పరిధిలో లోవోల్టేజ్ ఉన్న ఆనంతసాగర్, నమ్లి మేట్, తుర్కాపల్లి, గంగాపూర్, చాప్టా కె. శేరి తాండ కు రూ.18 లక్షలు, నిజాంపేట్ మండలం పరిధిలో లోవోల్టేజ్ ఉన్న ఖానాపూర్ జె, తెట్టకుంటా తాండ , ఎనక్ పల్లి తాండ ,గడ్డ తాండ , బల్కం చెల్కతాండ , నాగ్ధర్, మొదలకుంట తాండ, నిజాంపేట్ గ్రామంకు రూ.24 లక్షలు,సిర్గాపూర్ మండలం పరిధిలో లోవోల్టేజ్ ఉన్న కద్పల్ ఎస్సి కాలని, గోసాయిపల్లి, పోచపూర్ ఎస్సి కాలని,పొట్ పల్లి, చీమల్ పాడ్, సూర్య తాండ , సిర్గాపూర్, పటేల్ తాండ, అంతర్గామ తండాకు రూ.27 లక్షలు, కిష్టాపూర్ నుండి కల్హేర్ వరకు 33 కెవి 7 కిలో మీటర్ల లైన్ కు రూ.49.49 లక్షలు, కంగ్రి నుండి తడ్కల్ వరకు 33 కెవి 14 కిలో మీటర్ల లైన్ కు రూ.98 లక్షలు, నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలో ఎస్సి, ఎస్టీ, బిసిలకు 2000 స్తంభాలకు గాను రూ.1కోటి మంజూరు చేసినట్లు తెలిపారు. మనూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభించిగా, సిర్గాపూర్ మండల కేంద్రంలో 132 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకా రెండు 33/11 కెవి సబ్ స్టేషన్ కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు.ఇవి త్వరలో అది కూడా మంజూరు చేయిస్తామన్నారు. 24 గంటలు నాణ్యమైన నిరంతరం విద్యుత్ అందించాలని లక్ష్యంతో ప్రత్యేక నిధులు కేటాయించి విద్యుత్ సమస్యను తీర్చడం జరిగిందన్నారు

# కడప విమానాశ్రయ అభివృద్ధికి చర్యలు: జిల్లా కలెక్టర్ డా. శ్రీ ధర్ చెరుకూరి

**కడప ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** పర్యావరణానికి ఎలాంటి అంతరాయం లేకుండా, నిబంధనలకు లోబడి.. కడప ఏరోడ్రమ్ అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్, ఏరోడ్రమ్ కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్, ఏరోడ్రమ్ కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన కడప ఏరోడ్రమ్, ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కమిటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సేఫ్టీ, సెక్యూరిటీ కు సంబంధించిన పలు విషయాలను, ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలను కల్పించడంలో భాగంగా నిరంతర నీటి సదుపాయం, మెరుగైన రోడ్లను ఏర్పాటు చేస్తూ విమానాశ్రయ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై కమిటీ చర్చించింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన సేవారంగంలో ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని.. భారతీయ విమానాశ్రయాలను ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా విమానాశ్రయాల్లో ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగు పరుస్తోందన్నారు. కడప విమానాశ్రయం నుండి భవిష్యత్తులో పయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నూతన టెర్మినల్ భవన నిర్మాణానికి భారతీయ విమానాశ్రయాల ప్రాధికార సంస్థ తగు చర్యలు చేపట్టిందన్నారు. నూతన టెర్మినల్ భవన అభివృద్ధి పనుల అనంతరం కడప కడప విమానాశ్రయం ఒక అపురూపమైన నూతన జవసత్వాలు సంతరించుకుని, అత్యుత్తమ శ్రేణి ఎయిర్ పోర్ట్ గా ప్రాముఖ్యత సంతరించుకోనుం దన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ అభివృద్ధి పనుల్లో భాగంగా.. ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఆర్%డ%బి, నేషనల్ హైవే,



పోలీస్ శాఖలు జాయింట్ కమిటీగా ఏర్పాటై.. అందుకు సంబంధి చిన రోడ్లు, రవాణా వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాల ఏర్పా ట్లను పర్యవేక్షిస్తుందన్నారు. పర్యావరణ, అటవీశాఖ అనుమ తులను పరిశీలించి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు.. అవసరమైన అన్ని రకాల చర్యలను చేపట్టనున్నట్లు తెలిపారు. పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏరో డ్రమ్ అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక సదుపాయాల్లో భాగంగా.. ప్రధానంగా మెరుగైన రోడ్లు, నిరంతర నీటి సదుపాయాలను కల్పించాలన్నారు. ఏపీఎస్పీఎస్ లో భాగంగా కొరత ఉన్న భద్రతా సిబ్బందిని కుడా పూరించేందుకు సహకారం అందిస్తామన్నారు. ఏరో డ్రమ్ లో భద్రతా వాహనాల ఏర్పాటు కోసం.. రెవెన్యూ, కడప మున్సిపల్ కార్పోరేషన్, పోలీసు శాఖల సమన్వయ నిర్ణయంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఎయిర్ పోర్ట్ పరిసరాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంలో కడప మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. విమానాశ్రయంలో ప్రజలకు మరిన్ని సౌకర్యాలను కల్పించాలని, విమానాశ్రయాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. విమానాశ్రయ ప్రాంగణంలో భద్రతా భద్రతా చర్యలను పెంపొంది ంచాలని, చుట్టుపక్కల ఎటువంటి చెత్త లేకుండా చర్యలు చేపట్టాల ని సంబంధిత అధికారులను ఆదేశించారు. కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించుకుని.. ఎయిర్ పోర్టు పరిసరాల్లో ఎలాంటి అనధికారిక చర్యలు కానీ, భద్రతకు భంగం వాటిల్లే సంఘటనలు కానీ, నిర్మాణ పనులకు ఆటంకం కలిగించే చర్యలు కానీ చోటు చేసుకోకుండా రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో నూతన డొమెస్టిక్ టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా.. పర్యావర ణానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏరో డ్రమ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవా లన్నారు. ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున, జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు ఏ.ఆర్. అదనపు ఎస్పీ బి. రమణయ్య, విమానాశ్రయం డైరెక్టర్, కమిటీ కన్వీనర్ సుజిత్ కుమార్ పోదర్,మున్సిపల్ కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏయిర్ పోర్ట్ డిజిఎం లు వి. రాజశేఖర్, పి.వి.శ్రీధర్, జె ఈ బి. నిఖిల్, టెర్మినల్ మేనేజర్ ఎన్. జోబన్న, డిఎం %డ% హెచ్ఓ డా. కె. నాగరాజు, ఏ. హెచ్. జెడి శ్యారదమ్మ, ఆర్ అండ్ బి ఎస్ ఈ చంద్రశేఖర్, సభ్యులు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు చర్యలు: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఈనెల ఫిబ్రవరి 10తేదీన జిల్లాలో ఉన్న 1నుంచి 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులు సూచించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాలులో నులి పురుగుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై (జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్) సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ నులి పురుగులు ప్రమాదకరమని, వీటి తో రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చన్నారు. నులి పురుగుల నియంత్రణ కీలకమైన అంశమని, దీనిపై నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి కేటాయించిన విధులను సమన్వయంతో కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు.ఈ నెల ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో నులిపు రుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో జిల్లా వ్యాప్తంగా గుర్తించిన నాలుగు లక్షల 70 వేలకు పైగా ఉన్న పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలన్నారు.జిల్లాలో మొత్తం 5,20,000 నులి పురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని తెలిపారు. ఆశా వర్క ర్లు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, స్వయం సహాయక బృందాలు, తల్లిదండ్రులు ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.ఆర్టీసీ బస్టాండ్స్ , రైల్వే స్టేషన్, ఇతర ముఖ్యమైన ప్రాంతాలలో స్పెషల్ కౌంటర్లను ఏర్పాటు చేసి ఏఎన్ఎంల పర్యవేక్షణలో మాత్రలను పంపిణీ చేయాలన్నారు. ఆల్బెండజోల్ మందు విషయంలో తల్లిదండ్రులు అపోహలు వీడాలని ఇది పూర్తి సురక్షితమని ఆయన తెలిపారు. అలాగే మండల,జిల్లా స్థాయిలలో ర్యాలీ, మారతాన్ రన్ వంటి అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.ఎక్కడా మందుల కొరత రాకుండా చూసుకోవాలని జిల్లా వైద్యాధికారి శాఖను ఆదేశించారు. అలాగే గోడ పత్రులను పాంప్లేట్లను తయారు చేయించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఐసిడిఎస్, విద్యాశాఖ, కమిషనర్లు, ఎంపీడీవోలు సిడిపివోలు, డిఆర్డిఏ అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.అనంతరం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై రూపొందించిన వాల్పోస్టర్ల ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. మాప్ అప్ డే ఫిబ్రవరి 17 ఈనెల ఫిబ్రవరి 10తేదీన అనారోగ్య, గైర్హాజరు, ఇతర కారణాల వల్ల నులిపురుగు మాత్రలు వేసుకోని విద్యార్థులకు తప్పనిసరిగా మాప్ అప్ రోజు ఈ నెల ఫిబ్రవరి 17వ తేదీన అందించాలని సూచించారు. నులిపురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు – పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. – పిల్లల చేతివేళ్ల గోర్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. వాటిలో మట్టి చేరకుండా చూసుకోవాలి. –పరిశుభ్రమైన నీటినే తాగాలి. తినే ఆహారం కలుషితం కాకుండా మూతలు పెట్టాలి. –సాధ్యమైనంత వరకు వేడిగా ఉన్న పదార్థాలే తీసుకోవాలి. ఈగలు, దోమలు ఆహారంపై వాలకుండా జాగ్రత్తపడాలి. –పండ్లు, కూరగాయలు, ఆకుకూరలను శుభ్రమైన నీటితో కడిగిన తర్వాతే వాడాలి. – బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జనను మానేసి మరుగుదొడ్ల వాడకాన్ని అలవాటు చేసుకోవాలి. –మలవిసర్జన తర్వాత చేతులను సబ్బులతో బాగా కడుక్కోవాలి. –పిల్లలు ఆటల సమయంలో, బయట తిరిగేటప్పుడు బూట్లు లేదా చెప్పులు ధరించాలి. ప్రయోజనాలు ఆల్బెండజోల్ మాత్రలు వాడటం వల్ల కడుపులోని నులిపురుగులు తగ్గిపోతాయి. వీటిని నిర్మూలించడం వల్ల రక్తహీనతను నియంత్రణలోకి వస్తుంది. పోషకాహార అవసరాన్ని మెరుగుపరుస్తుంది. వ్యాధి నిరోధకత మెరుగవుతుంది. చదువుపై ఏకాగ్రత, నేర్చుకోగల సామర్థ్యం పెరుగుతుంది. పని సామర్థ్యం కూడా పెరుగుతుంది. %ణశీ%'%ం% చేయవలసినవి – ఆల్బెండజోల్ మాత్రలు మధ్యాహ్నం భోజనం తర్వాత వేసుకోవాలి. -1 -2 సంవత్సరాలలోపు పిల్లలు 200 మిల్లీ గ్రాముల మాత్రను క్రష్ (పగలగొట్టి) స్పూన్ వాటర్ లో కలిపి తాగించాలి., 3–19 సంవత్సరాల పిల్లలు 400 మిల్లీ గ్రాముల




మాత్రను బాగా నమలి తగినంత నీరు తాగాలి. – ఓ ఆర్ ఎస్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలి –ఈ మాత్రలను పిల్లలకు అంగన్వాడి, పాఠశాలలు, కళాశాలలో ఆశ కార్యకర్త, టీచర్లు, అధ్యాపకులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో వేయించాలి –ఆల్బెండజోల్ మాత్రలపై అంగన్వాడి, స్కూలు, కళాశాలలో పిల్లలకు 'ఆరోగ్య విద్య' ద్వారా అవగాహన కల్పించాలి – ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థుల యొక్క డైరీలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పొందుపరిచి, తల్లిదండ్రులకు తెలియజేయాలి.– ఈ మాత్రను ప్రతి ఆరునెలలకోసారి వేసుకోవడం వల్ల నులిపురుగులు తగ్గిపోతాయి%ణశీఅ%'%ం% చేయకూడనివి–అనారోగ్య కారణాలు ఉన్న పిల్లలకు ఈ మాత్రను వేయరాదు–ఈ మాత్రను మింగాలని విద్యార్థులకు సూచించరాదు.(ఈ మాత్రం మింగకూడదు నమిలాలి)–తడి మరియు ఎండ ప్రాంతాలలో ఈ మాత్రలు ఉంచరాదు –ఈ మాత్రను పిల్లల చేతికిచ్చి ఇంటికి పంపరాదుఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్, జడ్పీ సీఈవో ఓబులమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతమ్మ, రిమ్స్ సూపరిండెంటెంట్ రమా దేవి, డి ఐ ఓ ఉమా మహేష్ కుమార్, ఆర్.బి.ఎస్.కే పి.ఓ డాక్టర్ ఎస్ రమేష్, డీపీఎంఓ శశిభూషణ్ రెడ్డి, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు

# తిరుమలలో దంపతుల ఆత్మహత్య



**తిరుమల ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు ):** తిరుమలలో ఎవరూ ఊహించని ఘోరం జరిగింది. శ్రీవారి దర్శనానికి వచ్చిన దంపతులు తిరుమల కాటేజీలోనే ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. తిరుపతి అబ్బన్న కాలనీకి చెందిన రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు నాయుడు (60), ఆయన భార్య అరుణ (55) తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చారు. నందకం అతిథి గృహంలోని గది నెంబర్ 203ను అద్దెకు తీసుకున్నారు. ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. తిరుపతి నుంచి తిరుమల కొండపైకి వచ్చి కాటేజీలో ఆత్మహత్య చేసుకోవటం, అందులోనూ భార్యాభర్తలు ఇలా తిరుమలలో చనిపోవాలని నిర్ణయించుకోవటం చర్చనీయాంశంగా మారింది. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం తిరుపతి ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్య సమాచారాన్ని తిరుపతిలో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు పోలీసులు. పిల్లలు, బంధువులు కొండకు వచ్చి పోలీస్ విచారణకు హాజరయ్యారు.

# భద్రకాళి వీరభద్ర స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే పూజలు





**పత్తికొండ హొసూరు ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** పత్తికొండ మండలం హొసూరు గ్రామంలో వెలసిన భద్రకాళి వీరభద్ర స్వామి రథోత్సవంలో పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహించారు. శుక్రవారం రథోత్సవం సందర్భంగా గ్రామ టీడీపీ నాయకులు ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. ముందుగా భద్రకాళి వీరభద్ర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు మంత్ర చరణాల మంగళ వాయిద్యాలు భక్తుల హర్షధ్వానాల మధ్య భద్రకాళి వీరభద్ర స్వామి మహా రథోత్సవానికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి రథాన్ని ముందుకు లాగారు. రథం ముందుకు సాగుతుండగా భక్తులు గోవిందా గోవిందా, హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు జయధ్వానాలు పలికారు. ఈ కార్యక్రమంలో బత్తిన వెంకట్రాముడు, సాంబశివరెడ్డి, తుగ్గలి నాగేంద్ర మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని కలిసిన తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ

**తిరుపతి ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ నందు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన ఆర్.సి.మునికృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్వాసకోశ వ్యాధి గ్రస్తులకు అందుబాటులో ఆక్సిజన్



**వేంపల్లె ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** స్థానిక పులివెందుల రోడ్డులో శ్వాసకోశ వ్యాధి గ్రస్తులకు ఆక్సిజన్ అందుబాటులో ఉన్నట్లు ఎస్ కెబి ఏజెన్సీ నిర్వాహకుడు కమాల్ బాష తెలిపారు. గతంలో శ్వాసకోశ వ్యాధి గ్రస్తుల వారు ఆక్సిజన్ అవసరం అయితే దూర ప్రాంతాలైనా కడప, ప్ర, పులివెందుల ప్రాంతాలకు వెళ్లి ఆక్సిజన్ ను తెచ్చుకొనే వారు. అయితే ప్రస్తుతం దూర ప్రాంతాలకు వెళ్లకుండా వేంపల్లెలోనే ప్రజలకు అందుబాటులో ఆక్సిజన్ ఏజెన్సీని ఏర్పాటు చేశారు. ఆక్సిజన్ కావాల్సిన శ్వాసకోశ వ్యాధి గ్రస్తులు ఇంకా దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఎస్ కెబి ఏజెన్సీని సంప్రదిస్తే ఇంటికే ఆక్సిజన్ ను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అవకాశాన్ని శ్వాసకోశ వ్యాధి గ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆక్సిజన్ కావాల్సిన వారు 9100301832 కు ఫోన్ చేయాలని ఏజెన్సీ నిర్వాహకుడు కమాల్ బాష తెలిపారు.

# గండికోటలో భద్రతా చర్యలు పటిష్టంగా ఉండాలి

- డిఎస్పి వెంకటేశ్వరరావు



**జమ్మలమడుగు 07(తెలంగాణ తెలుగు):** జమ్మలమడుగు మండలంలోని ప్రఖ్యాత పర్యాటక కేంద్రమైన గండికోటలో భద్రతా చర్యలు పటిష్టంగా ఉండాలని జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం గండి కోటలోని రిసార్ట్ రూములు, టెంట్లు వేసే యజమానులకు సిబ్బందికి భద్రతా చర్యలపై డిఎస్పి వెంకటేశ్వరరావు సమావేశం నిర్వహించారు. డిఎస్పి మాట్లాడుతూ గండికోటకు వచ్చే పర్యాటకులతో తప్పనిసరిగా ఆధార్ కార్డులు తీసుకుని వారి వివరాలు చెక్ చేసి రికార్డులో నమోదు చేసుకోవాలని ఎవరైనా అవాంఛనీయ ఘటనకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం అందజేయాలని తెలిపారు. అలాగే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జమ్మలమడుగు అర్బన్ ఇన్స్పెక్టర్ లింగప్ప మరియు ఎస్ఐ రామకృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బత్యాల కుమార్తె నిశ్చితార్థ వేడుకలు

- పెద్ద ఎత్తున హాజరైన నేతలు, ప్రముఖులు



**రాజంపేట ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు కుమార్తె డాక్టర్ మాధురి నిశ్చితార్థ వేడుకలు తిరుపతి శ్రీ కన్వెన్షన్ లోని హెచ్ టు హాల్లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుంచి బత్యాల, బంధువులు అభిమానులతో పాటు, అధికార,మాజీ ఎమ్మెల్యేలు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. కుమార్తె డాక్టర్ మాధురి నిశ్చితార్థ వేడుకలకు హాజరైన వారందరినీ బత్యాల ఆప్యాయంగా ఆహ్వానించి చిరునవ్వుతో పలకరించి వారితో ఫోటోలు దిగారు అనంతరం హాజరైన వారందరికీ ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. నిశ్చితార్థ వేడుకలకు హాజరైన వారిలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాజంపేట, రైల్వే కోడూరు నియోజవర్గంలోని అన్ని మండలాల నుంచి పలువురు ప్రముఖులు కూటమి పార్టీల నాయకులు ఉన్నారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

- 12 వరకూ దరఖాస్తుల స్వీకరణ: ఎంపీడీవో

**బొమ్మనహల్ ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):-** ప్రభుత్వ అందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను ఈ నెల 12 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చు అని,బొమ్మనహల్ మండల ఎంపీడీవో,తెలియజేశారు,సందర్బంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని,లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కల్పనకు స్వీకరిస్తున్న దరఖాస్తుల గడువును ఈ నెల 12 తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు వారు వెల్లడించారు.

# పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయలో మాతృభాష తెలుగు కూడా బోధించాలి

- విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా విద్యా బోధన చేయాలి
- పుస్తకోపహార్" ద్వారా ఆసక్తి ఉన్నవారు పుస్తకాలను అందించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** కేంద్రీయ విద్యాలయలో మాతృభాష తెలుగు ను కూడా బోధించాలని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. గురువారం పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, గుత్తి నందు 3 వ విద్యాలయ కూడా మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రానున్న యేడాది (2025-26) %ఖఘూ% మార్గదర్శకాల ప్రకారం తరగతి సీట్లను పెంచి అడ్మిషన్స్ కూడా పూర్తి చేయాలన్నారు.కాంట్రాక్ట్ ఉపాధ్యాయులందరికీ జీతాలు, హౌస్ కీపింగ్ మరియు సెక్యూరిటీ సిబ్బందికి ప్రతి నెల 5వ తేదీ లేదా అంతకు ముందే చెల్లించే ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రతి పరీక్ష ముగిశాక మరియు ప్రతి నెల చివరి పనిదినం నాడు పేరెంట్స్ మీటింగ్‌లు నిర్వహించాలన్నారు. పిల్లల సమాధాన పత్రాలను తల్లిదండ్రులకు చూపాలని, సబ్జెక్ట్ టీచర్లు మరియు తల్లిదండ్రుల మధ్య విద్యాపరమైన మెరుగుదల కోసం సూచనలు, సలహాలతో కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. NEP 2020 ప్రకారం, ఉపాధ్యాయులు %KVS & CBSE% మార్గదర్శకాల ప్రకారం వారి బోధనా అభ్యాస పద్ధతులను నవీకరించడానికి మరియు పాఠ్యాంశ మార్గదర్శకాలతో తాజాగా ఉంచడానికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వర్క్‌షాప్‌లు మరియు శిక్షణ పొందాలని అన్నారు.నిరుపయోగంలో ఉన్న వస్తువులు, ఫర్నిచర్ ను ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం తొలగించి వాటి ద్వారా వచ్చే మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేయాలన్నారు2025-26 సంవత్సరానికి కాంట్రాక్టు ఉపాధ్యాయుల నియామకం కోసం ఇంటర్వ్యూల నిర్వహణ ప్రభుత్వ ఆదేశాలనుసారం నియామకాలు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా జ్యోతి నిర్మల %Retd. TGT%-ఇంగ్లీష్.ద్వారా స్టాఫ్ క్వార్టర్ ఖాళీ చేయాలని 2025, జనవరి నెలలో మూడు నోటీసులు జారీ చేసినా ఆమె స్పందించడం లేదన్నారు.అందువల్ల చాలా మంది అర్హులైన ఉపాధ్యాయులకు స్టాఫ్ క్వార్టర్ కేటాయించలేక పోతున్నామని ఈ విషయంలో జోక్యం చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ నుకోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆర్డీవో మరియు ఎస్పీలకు తగు సూచనలు జారీ చేశారు.అలాగే PRT-సంగీతం టీచర్ జితేంద్ర భట్టి అనుమతి లేకుండా పాఠశాల క్యాంపస్ నుండి వెళు తున్నాడని,అతను ముందస్తు అనుమతి లేకుండా సెలవులు తీసుకోవడంతో పాటు, తరచుగా సెలవు దరఖాస్తును సమర్పించడం లేదన్నారు.అంతే కాకుండా, అతను %CCS% నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఛారిటబుల్ ట్రస్ట్‌ను నడుపుతున్నాడని, పాఠశాల కార్యకలాపాలకు కూడాఆటంకం కలిగించేలా తల్లిదండ్రులను ప్రేరేపిస్తున్నాడని కమిటీ సభ్యులు ఫిర్యాదు చేయగా వారిపై ప్రభుత్వం నియమ,నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.కేంద్రీయపాఠశాల నందు "పుస్తకోపహార్" ద్వారా ఒక తరగతి నుండి మరొక తరగతికి వెళ్లే సమయంలో విద్యార్థులు వారి బాగున్న పుస్తకాలను లైబ్రరీలో ఇచ్చి వారి పేరలను నమోదు చేస్తున్నారని, ఆ పుస్తకాలను పుస్తకాలు కొనలేని పిల్లలకు ఉపయోగపడే విధంగా ఉన్నందున ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించాలన్నారు.అంతేకాకుండా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మంచి పుస్తకాలను,నవలలను, పోటీ పరీక్షలకు పనికి వచ్చే పుస్తకాలు,విద్యార్థులకు ఉపయోగపడే ఎటువంటి పుస్తకాన్ని అయినా ఇస్తే వారి పేర్లను నమోదుచేసి లైబ్రరీలో ఉంచాలని,ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో గుత్తి తహసిల్దార్ ఓబులేసు, హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అసిస్టెంట్ కమిషనర్లు టి.ప్రభుదాస్, అనురాధ, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మల్కి సబ్, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉష, జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం ఉషారాణి, యోగ మాస్టర్ రామకృష్ణారావు, కోఆపరేట్ నెంబర్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు రవీంద్రబాబు పాల్గొన్నారు.

# వైద్యుల పనితీరు మారకుంటే చర్యలు తప్పవు

- వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ కమిషనర్ రమేష్ కిషోర్



**జమ్మలమడుగు ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి లోని డాక్టర్ల పనితీరు మారాలని ప్రజలకు వైద్యం అందించే విషయం లో ఏలాంటి నిర్లక్ష్యం వహించకుండా మెరుగైన వైద్య సేవలుఅందించాలని వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ కమిషనర్ రమేష్ కిషోర్ పేర్కొన్నారు గురువారం సాయంత్రం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో జాయింట్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య సేవలు అందించే విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని పురుషులు మరియు స్త్రీల వార్డులను పరిశీలించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా జెసి రమేష్ కిషోర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు తక్కువగా నమోదవుతున్నాయని, జనాభాకు సరిపడా కేసులు నమోదు కాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. వంద పడకలకు సరిపడా వైద్యులు పరికరాలు అందుబాటులో ఉన్నా కూడా ప్రజలకు వైద్యం అందించడంలో డాక్టర్లు నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటి కైనా డాక్టర్లు తమ పద్ధతులు మార్చుకొని పేద ప్రజలకు మెరుగైన సేవ అందించాలని లేకుంటే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని, సమయపాలన పాటించి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని లేకుంటే కఠిన చర్యల తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ రఫిక్ పాషా, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజ్ ఉద్యోగుల జీతాలు వెనక్కి తీసుకోవడం సరి కాదు

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు

**రాయచోటి ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):**రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల విజన్ 2047 తో సంపద సృష్టించి రాష్ట్రాభివృద్ధిని పరుగులెత్తిస్తానని చెప్పడం వెనుక డిగ్రీ కాలేజ్ కాంట్రాక్టు ఉద్యోగుల జీతం వెనక్కి తీసుకుని సంపద సృష్టి అనడం దారుణం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యగులకు 2019లో 10 రోజుల మినహాయించి ఏప్రిల్,మే నెలలు తో అన్ని నెలలకు వేతనాలు చెల్లించి ఇదే పద్దతి అమలు చేసే విధంగా 2020,2021 ప్రొసీడింగ్స్ అమలు చేసి నోలిపివేస్తే కంటిన్యూ చేయాల్సిన కూటమి ప్రభుత్వం ఆ పని చేయకపోగా 2021 సంవత్సరంలో వాడిన కరెంట్ కు విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలలను సర్ చార్జీలు పేరుతో 20 వేల కోట్ల బారాన్ని వేసినట్లు 2019 లో ఏప్రిల్ మే నెలల పని చేసిన కూడా ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలను వెనక్కి తీసుకోవాలని జీ.ఓ వదలడం దారుణం అని వెంటనే జి.ఓ వెనక్కి తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 12న శ్రీ రామకృష్ణ తీర్థ ముక్కోటి



**తిరుమల ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):**కలియుగ వైకుంఠమైన తిరుమల దివ్య క్షేత్రంలో ఫిబ్రవరి 12వ తేదీ బుధవారం శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి అత్యంత వైభవంగా జరుగనుంది. పురాణాలపరంగా తిరుమలలో 3 కోట్ల 50 లక్షల పుణ్యతీర్థాలు ఉన్నాయి. అయితే ఈ పుణ్యతీర్థాలలో, సప్తగిరులలో వెలసి ఉన్న సప్త తీర్థములు ప్రముఖమైనవి. వీటిలో స్వామి పుష్కరిణీ తీర్థము, కూమారధార తీర్థము, తుంబురు తీర్థము, శ్రీరామకృష్ణ తీర్థము, ఆకాశగంగ తీర్థము, పాపవినాశన తీర్థము, పాండవ తీర్థము అత్యంత ప్రసిద్ధమైనవి. ఈ తీర్థాలలో స్నానమాచరించిన యెడల భక్తులు పరమ పావనులై ముక్తి మార్గం పొందగలరని ఆర్యోక్తి. శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి ప్రతి ఏటా మకరమాసం నందు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పుణ్యతీర్థము స్వామివారి ఆలయానికి 6 మైళ్ళ దూరంలో వెలసివున్నది. పుష్యమి నక్షత్రంతో కూడిన పౌర్ణమినాడు ఈ రామకృష్ణ తీర్థ పర్వదినమును ఆలయ అర్చకులు అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. స్కంద పురాణానుసారం పూర్వకాలమున శ్రీరామకృష్ణుడను మహర్షి వేంకటాద్రిపై తపస్సు చేసి, తాను స్నానమాచరించడానికి ఈ తీర్థాన్ని రూపొందించుకున్నాడు. ఈ తీర్థ తీరమున నివసించుచూ, స్నానపానాదులు చేయుచూ, శ్రీమహావిష్ణువును గూర్చి కఠోర తపస్సు ఆచరించి విష్ణువు సాక్షాత్కారంతో ముక్తి పొందారు. ఎవరైనా మానవులు అజ్ఞానంతో తల్లిదండ్రులను, గురువులను దూషించినందు వల్ల కలిగినటువంటి దోషమును, ఈ పుణ్యతీర్థమునందు స్నానమాచరించుట వలన ఆ దోషము నుండి విముక్తి పొంది సుఖముగా జీవించగలరని ప్రాశస్త్యం. ఈ పర్వదినంనాడు శ్రీవారి ఆలయ అర్చకులు మంగళవాయిద్యాలతో ఆలయ మాడ వీధుల గుండా పూలు, పండ్లు, స్వామివారి ప్రసాదాలు మొదలగు పూజా సామగ్రిని తీసుకు వెళ్ళి శ్రీరామకృష్ణ తీర్థంలో వెలసివున్న శ్రీరామచంద్ర మూర్తి మరియు శ్రీకృష్ణుని విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించడంతో శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి ముగియనున్నది.

# లక్కిరెడ్డిపల్లి మండలంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పర్యటన

**అన్నమయ్య జిల్లా ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం లో ఈ- క్రాప్ తనికిలో భాగంగా కోనంపేట గ్రామంలోనీ మామిడి తోటలను జాయింట్ కలెక్టర్ గారు పరిశీలించారు.రీ సర్వే సక్రమంగా నిర్వహించి ప్రతిరైతుకు సరైన హద్దులు చూపించాలని అలాగే రీ సర్వే కి వెళ్ళే ముందు ప్రతిరైతు కి మూడు రోజులు ముందుగానే నోటీసు లు జారిచేసి వారు కానీ వారి కుటుంబ సభ్యులు కాని అందుబాటు లో ఉండేలాగా చూసుకోవాలన్నారు.లక్కిరెడ్డిపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనికి చేసి తహసీల్దార్ శ్రీనివాసులు గారి సమక్షం లో వీఆర్వో ల ద్వారా పలు రకాల ఫైల్స్ ను తెప్పించు కుని పరిశిలించి వీఆర్వో లు,సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలని వారికి తగు సుచనలు చేసి వీలైనంత త్వరగా ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు.లక్కిరెడ్డిపల్లి లోని ప్రజలు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగ ఆయన సానుకూలంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ పర్యటనలో డూప్యూటి తహసీల్దార్ హరిప్రసాద్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్ మరియు మండల సర్వేయర్ మదన్మోహన్ రెడ్డి,హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.



# ఉండెల సుబ్బారెడ్డి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



**లింగాల ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** మండలం తేరనామా పల్లి గ్రామానికి చెందిన ఉండల సుబ్బారెడ్డి (80 సంవత్సరాలు) మరణించడం తో భార్య ఓబుళమ్మ, కుమారుడు లక్ష్మీ నారాయణ రెడ్డి, కుమార్తె లు లక్ష్మీ నారాయణమ్మ, సర్వేశ్వరి,చంద్రకళ, కోడలు గంగభ వాని, అల్లుళ్ళు శివ శంకర్ రెడ్డి, నాగిరెడ్డి, నరసింహ రెడ్డి,మనవళ్ళు యశ్వంత్ రెడ్డి,జయంత్ రెడ్డి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ నేత్రదానం అనే బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక సంప్రదాయం గా అలవరచుకోవాలని, కుటుంబం లోని వ్యక్తి లేదా బంధువులు సన్నిహితులు మరణించిన సమయంలో పుట్టెడు దుఃఖం లో ఉన్న కుటుంబ సభ్యులు మనసు నిబ్బరం చేసుకుని నేత్రదానం చేసేందుకు 9866727534 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే పార్థివ దేహం వద్దకే వచ్చి అంత్యక్రియలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఒక వ్యక్తి నుండి సేకరించే నేత్రాలు అంధత్వంతో బాధ పడుతున్న ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించే పుణ్యకార్యం నేత్రదానం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అంధరహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, గ్రామస్థులు, బంధువులు, సన్నిహితులు మరియు సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# వేసవిలో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి.. తాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. వేసవిలో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి అవసరాల సన్నద్ధతపై.. సంబంధిత మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకుని పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. మార్చి 20వ తేదీ లోపు పులివెందుల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా.. పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేయాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలను అందజేసి.. త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. ఈ వేసవిలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని.. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, ప్రాంతాల్లో తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల మున్సిపాలిటీకి తాగునీరందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ వీరన్న, ఈఈ విజయ్ భాస్కర్, పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు, ఈ ఈ చిదానంద రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాపురుణాల కోసం దరఖాస్తు గడువు నెలాఖరుకు పొడిగించాలి

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** కాపు రుణాల కోసం దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించాలని కాపు కార్పొరేషన్ స్టీరింగ్ కమిటీ మాజీ సభ్యుడు అల్లం చంద్రశేఖర్ తెలిపారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాపు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం జనవరి 30 నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు అవకాశం ఇచ్చిందన్నారు.దీనిపై అభ్యంతరాలు రావడంతో ఈ నెల 12 వరకు పొడిగించారని,రుణాల కోసం అవసరమైన సర్టిఫికేట్లను తీసుకోవడానికి సమయం సరిపోదని అందువల్ల ఈ నెల 28 వరకు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 32 శాతం కాపులు ఉండగా వంద యూనిట్లు మాత్రమే కేటాయించారని,వంద యూనిట్లు ఏమాత్రం సరిపోవని,యూనిట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.బ్యాంకులు లబ్దిదారులను ఇబ్బంది పెట్టకుండా రుణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్,సుబ్రహ్మణ్యం,సాయి వంశీ,రాజేంద్ర పాల్గొన్నారు.



# నూలి పురుగుల పోస్టర్లు విడుదల



**వేంపల్లె ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** నూలి పురుగుల పోస్టర్లును ఎంపిడిఓ కుళాయమ్మ విడుదల చేశారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నూలి పురుగుల పోస్టర్లు విడుదల కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో ఎంపిడిఓ కుళాయమ్మ పోస్టర్లును విడుదల చేసి వ్యాధులపై ఎక్కువగా ప్రచారం చేయాలని వైద్యులను కోరారు. నూలి పురుగుల నివారణకు కోసం అల్బెండాజోల్ మాత్రాలను ఉచితంగా పిల్లలకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. 10 వ తేదిన నూలి పురుగుల మాత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలోకి వెళ్లి అల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అల్బెండాజోల్ మాత్రాలు వేసుకోవడం వలన కడుపులో ఉన్న పురుగులు చని పోవడం జరుగుతుందని చెప్పారు. కడుపులో నూలి పురుగుల ఉండడం వలన ఎక్కువగా చిన్న పిల్లలకు కడుపు నోప్పి రావడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తాళ్ళపల్లె వైద్యురాలు స్వాతి సాయి, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అపోలో డయాగ్నస్టిక్ సెంటర్‌ను ప్రారంభించిన నంద్యాల రాఘవరెడ్డి



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** ప్రొద్దుటూరు పట్టణంలో స్థానిక పోసిన కాంపౌండ్ ఆవరణలో మొట్టమొదటిసారిగా ఏర్పాటుచేసిన అపోలో డయాగ్నొస్టిక్ సెంటర్ ను మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా విశిష్ట సేవలు అందించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ప్రొప్రైటర్ సాటి శివ మాట్లాడుతూ...ప్రొద్దుటూరు పట్టణంలో మొట్టమొదటిసారిగా ప్రజలకు అతి చేరువలో సరసమైన ధరలలో వివిధ రకాల రోగ నిర్ధారణ పరీక్షల ఫలితాలను అందించేందుకు అపోలో డయాగ్నస్టిక్స్ సెంటర్ ను ప్రారంభించామని తెలిపారు.ఇంటి దగ్గరికి వచ్చి ఉచితంగా షాంపుల్స్ తీసుకుంటామని అలాగే ప్రతి శనివారం ఆదివారం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని మరియు మహిళలకు ప్రత్యేక ప్యాకేజీలు ఉంటాయని తెలిపారు.రాండం బ్లడ్ షుగర్ పరీక్షలు,ఫాస్టింగ్ తో పాటు ఫాస్టింగ్ అనంతరం కూడా పరీక్షలు చేస్తామన్నారు.ఇప్పటినుండి వారం రోజుల వరకు 199 రూపాయల ప్యాకేజీ తోనే హెచ్ బి ఏ వన్ సి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ప్రత్యేక తగ్గింపు ధరలతో వివిధ రకాల రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.మా దగ్గర డయాబెటిస్ జనరల్ పరీక్షలు లివర్ థైరాయిడ్ కిడ్నీ క్యాన్సర్ హార్ట్ బోన్స్ లాంటి అన్ని రకాల పరీక్షలు అందుబాటు ధరలలో చేస్తామన్నారు.

# స్మార్ట్ సిటీ లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి

- స్మార్ట్ సిటీ ఎం.డి. ఎన్.మౌర్య



**తిరుపతి ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, ప్రాజెక్టుల ప్రతినిధులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ లో భాగంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆయా ప్రాజెక్టుల ప్రతినిధులు, అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టుల్లో పెండింగ్ లో ఉన్న పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. గరుడ వారధిలో కూడళ్లు, డివైడర్లు, గోడల సుందరీకరణ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, సిటీ ఆపరేషన్ సెంటర్, మల్టి లెవెల్ కార్ పార్కింగ్, తదితర ప్రాజెక్టులు సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్లు చంద్రశేఖర్, శ్యాంసుందర్, డి.ఈ.లు రాజు, మహేష్, మధు, ప్రసాద్, ఏ.ఓ. రాజశేఖర్, సి.ఎఫ్.ఓ. మల్లికార్జున, ఏ ఈ కాం ప్రతినిధులు బాలాజి, అనిల్, అఫ్కాన్స్ ప్రతినిధి స్వామి, ఐ ట్రిపుల్ సి, మల్టి లెవెల్ కార్ పార్కింగ్ ప్రాజెక్టుల ప్రతినిధులు ఉన్నారు.

# నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**దేవనకొండ ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** పిల్లల్లో నులిపురుగుల నివారణ కోసం పాఠశాల ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది పాటుపడాలని మండల వైద్యాధికారి డాక్టర్ విజయభాస్కర్,డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.శుక్రవారం వారి సందర్భంగా మాట్లాడుతూ..జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఈనెల 10వ తేదీన సోమవారం జరుగుతుందని,మన మండలంలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలు మొత్తం 17,672 మంది పిల్లలు వున్నారని,ప్రతి అంగన్వాడి, ప్రభుత్వ మరియు ప్రైవేట్,ఎయిడెడ్ స్కూలు మరియు కాలేజీలలో చదువుతున్న వారందరికీ ఆల్బెండజోల్-400 ఎంజి మాత్రలు మింగించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా నులిపురుగుల నివారణ పోస్టర్లను విడుదల చేశారు.డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లలకు కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల కడుపులో నొప్పి,రక్తహీనత,ఆకలి మందగించడం,బరువు తగ్గడం,వాంతులు, విరేచనాలు తరచుగా రావడం, జ్ఞాపక శక్తి తగ్గిపోవడం,పోషకాహార లోపం లాంటి లక్షణాలు ఉంటాయని,ఈ నులిపురుగుల నివారణ మాత్రలు మింగటం వలన పై లక్షణాలన్నీ నివారించ వచ్చునని తెలిపారు.మండలంలోని అందరు పిల్లలకు ఈ ఆల్బెండజోల్ మాత్రలు తప్పక మింగించాలన్నారు.అందులో భాగంగానే మండల అభివృద్ధి ఇంచార్జ్ అధికారి సూర్యనారాయణ ద్వారా స్కూలు ఉపాధ్యాయులకు ఈ మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీమతి నిర్మల,హెల్త్ సూపర్వైజర్లు శ్రీధర్,మద్దిలేటి మండలంలోని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



# 10న మద్దికేర సుబ్రహ్మణ్య స్వామి గుడి వద్ద ఉచిత వైద్య శిబిరం

- ఎస్వి.ప్రసాద్ యాదవ్ గారి జ్ఞాపకార్థం



**పత్తికొండ ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** మద్దికేరలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద ఈనెల 10వ తేదీన ప్రజలకు ఉచిత గుండె మరియు కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆలయనిర్వాహకులు ఎస్ వి విజయ్ ప్రసాద్ యాదవ్ తెలిపారు.శుక్రవారం ఈ సందర్భంగా గ్రామంలోనే పలు ప్రభుత్వ అధికారులను,అదేవిధంగా రాజకీయ ప్రముఖులను ఆయన కలిసి ఈ వైద్య శిబిరానికి హాజరుకావాలని ఆహ్వానించారు. పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ కుమార్ కు ఆహ్వాన పత్రిక అందజేశారు.అదేవిధంగా ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి ఉచితంగా కిమ్స్ సవేరా వైద్య బృందం 2 డి ఎకో,మరియు ఈసీజీ,అదేవిధంగా కంటికి సంబంధించిన పలు పరీక్షలు చేసి ఉచితంగా వైద్యం అందించనున్నారని అన్నారు.వైద్య పరీక్షలకు వచ్చిన వారికి భోజన సౌకర్యం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.ఈ హెల్త్ క్యాంపులో పాల్గొనాలనుకున్న వారు తమ పేర్లను నమోదు చేసుకొవాలన్నారు.నమోదు చేసుకోవాల్సిన ఫోన్ నెంబర్లు:8247452174,9985210169,8919887832.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో గల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ పరిధిలోని శ్రీనివాసం, పెద్దకాపు లేఔట్, ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, రెండో వార్డులో గల సచివాలయాలను, చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు స్థలపరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని సచివాలయాల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు మీ సచివాలయాల పరిధిలో చేయాల్సిన అన్ని సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది నగరంలోని అన్ని ప్రాంతాల్లో పర్యవేక్షిస్తూ అనధికారిక లేఅవుట్లు, తదితరాలను గుర్తించి కట్టడి చేయాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రమణ, రాజు, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏ.సి.పి.బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య

**వేంపల్లి ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ల్యాబ్ ను తనిఖీ చేసి ల్యాబ్ టెక్నీషియన్ హరి ని అడిగి మలేరియా, డెంగ్యూ కేసులు గురించి వివరాలు అడిగి తెలిదుకోవడం జరిగినది. తాళ్లపల్లె లో ఫ్రైడే – డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యకమములో ఆరోగ్య కార్యకర్త జ్యోతి ఆశా కార్యకర్త సుజాత పాల్గొన్నారు.



# వెంకటమ్మకు నివాళు లర్పించిన ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, రాజేందర్ రెడ్డి





**హనుమకొండ, ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ ఇటీవల మృతిచెందగా.., శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వారి స్వగ్రామం ఉప్పుగల్లు లోని వారి నివాసం నందు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యేల వెంట పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, హనుమకొండ జిల్లా ఆర్టిఏ సభ్యులు పల్లకొండ సతీష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, సయ్యద్ ఇంతియాజ్, ముచర్ల స్టాలిన్, ఆకుల కుమార్ తో పాటు స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

**- క్రీడలతోనే ఆరోగ్యం: సీఐ రవికుమార్**



**బయ్యారం,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని సిఐ రవికుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టపడి చదవాలని, ఇష్టపడి వ్యాయామ, క్రీడలు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర చారి ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారులు ఆందోళన



**జగిత్యాల,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** పట్టణంలోని కొందరు జువెలరీ షాప్ యజమానులు స్వర్ణకారులను ప్రజలను మోసం చేస్తూ నాణ్యతలేని బిస్కెట్ బంగారం అమ్ముతున్నారని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో దుకాణాలు బంద్ చేసి ఆందోళన నిర్వహించారు. మార్కెట్ వెనుక స్వర్ణకార వీధిలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు గన్నేరువరం బుచ్చయ్య సత్యనారాయణ కనపర్తి రవి సంతోష్ కత్తురోజు గిరి లు స్వర్ణకారులు పాల్గొన్నారు.

## చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**- సీరోల్ ఎస్ఐ సిహెచ్. నగేష్**

**సీరోల్, ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** మండలం చింతపల్లి గ్రామ ప్రజలకు చట్టాలపై సీరోలు ఎస్ఐ నగేష్ అవగాహనపై వివరించారు. జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు వచ్చే ఎంపీటీసీ, గ్రామపంచాయతీ ఎలక్షన్స్ పై అదే విధంగా ఎస్సై మాట్లాడుతూ చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, రోడ్డు భద్రత ప్రమాణాలు, సైబర్ క్రైమ్ లపై, ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జిగా ఎడ్ల ఉపేందర్ మాదిగ



**హనుమకొండ, ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో జనగామ జిల్లా చిలుపురి మండలం రాజవరం గ్రామానికి చెందిన ఎడ్ల ఉపేందర్ మాదిగ ను ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జిగా హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం నుండి ఏకగ్రీవంగా నియమిస్తూ నియామక పత్రం జారీ చేశారు. నాపై నమ్మకంతో ఈ కీలకమైన ఉమ్మడి జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు జాతి రీత్యా ప్రయోజనాల కొరకు సంఘ బలోపేతానికి నూతన కమిటీలు నిర్మించుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. తదంతరం ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు వారు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ ద్వారా ఆమోదం తెలిపిన సందర్భంగా యావత్ మాదిగల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ .. రాష్ట్రంలో మాదిగల ప్రాతినిధ్యం సంఖ్య ఎక్కువ ఉండడం వల్ల 9% శాతం నుండి 11% వరకు పెంచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సమ్మయ్య మాదిగ, బర్ల వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# లాభాల బాటలో వ్యవసాయ మార్కెట్

- **లైసెన్స్ పొందకుండా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు**
- **మార్కెట్ కమిటీ సెక్రటరీ ఇ.నరేష్**



**బయ్యారం, ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** లైసెన్స్ పొందకుండా ధాన్యం కొనుగోలు చేయరాదని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇ.నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ ను కొత్తపేట, గంధంపల్లి పంచాయతీ పరిధిలో వ్యవసాయ మార్కెట్ లైసెన్స్ కలిగిన వ్యాపారస్తులు లావాదేవీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ఇల్లందు వ్యవసాయ మార్కెట్ చెస్సు ద్వారా బయ్యారం మండలం నుండి 2023-24 సం.లో 23.29 లక్షలు ఉండగా 2024-2025 జనవరి మాసం వరకు 23.33 లక్షలకు చేరి ధాన్యం ద్వారా సెస్ వచ్చినట్లు తెలిపారు .72. 78 శాతం,2025 జనవరి మాసం వరకు వృద్ధిరేటు సాధించినట్లు తెలిపారు. లైసెన్స్ కలిగిన వ్యాపారులు ప్రతిరోజు కొనుగోలు వివరాలు రిజిస్టర్ ద్వారా నమోదు చేసుకొని ఉండాలని, లైసెన్సు కలిగిన వ్యాపారులను కచ్చితంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వ్యాపారస్తులు ఈ విషయాన్ని గమనించి ఆర్థిక లావాదేవీలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సూపర్వైజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహబూబికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** వర్ధన్నపేట మండల పరిధిలోని కట్ర్యాల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్బర్ తల్లి మహబూబి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, తుళ్ళ రవి, తీగల సునీత గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పోటీ పరీక్షలో వికసించిన జగిత్యాల జిల్లాకు చెందిన మహిళా కుసుమం



**జగిత్యాల,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి 2021 లో డిగ్రీ ముగించుకుని పోటీ పరీక్షల వైపు ప్రయాణం ప్రారంభించిన మెట్ పల్లి మం. రామలచ్చక్కపేట గ్రామం ఏఎస్సార్ తండాకు చెందిన గుగ్లవత్ బీమా నాయక్ కుమార్తె గుగ్లావత్ రాజమణి మొదట ఐ డి బి ఐ లో కాష్యరు గా సిక్స్ మంత్ వర్క్ చెత్తు ఈ మధ్య జరిగిన తెలంగాణ గ్రామీణ బ్యాంకు రిక్రూట్మెంట్ లో అసిస్టెంట్ మేనేజర్ గా ఉద్యోగం సాధించి పట్టుదల నిరూపించుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ ఈ ఉద్యోగం సాధించి ఎంతోమందికి స్ఫూర్తినిచ్చినటువంటి గుగ్లావత్ రాజమణి ని అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తన సాధన వెనక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో పనిచేసినటువంటి అధ్యాపకుల కృషి మరువలేనిదని ఈ సమయంలో ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ప్రమోద్ కుమార్, చంద్రయ్య, వరప్రసాద్,సంగీతారాణి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి పట్ల మానవత్వం చాటిన బిఆర్ఎస్ నేత వినోద్ కుమార్





**హనుమకొండ,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** తండారి పెల్లి స్టేషన్ ఘనపూర్ నుండి దమ్మన్నపేటకి బైక్ పై వస్తున్న మంద రాకేష్ వయస్సు (20). ఈ క్రమంలో దమ్మన్నపేట శివారులో కుక్క అడ్డం రావడంతో కింద పడగా తీవ్రంగా గాయపడి రోడ్ మీద ఉన్న రాకేష్ ని అటు వైపుగా వస్తున్న రాష్ట్రా మాజీ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అట్టి సంఘటనను చూసి చూసి వెంటనే యువకుడిని తన వాహనంలో వర్ధన్నపేట ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించేలా చుడాలని వైద్యులకు సూచించారు. అదే విధంగా ఈ మధ్యనే సుప్రీం కోర్ట్ ఎక్కడ రోడ్ ప్రమాదం జరిగిన అందుబాటులో ఎవరు ఉన్న వెంటనే ఆసుపత్రికి తరలించాలని తరిలించిన వారిపైన ఎటువంటి కేసులు ఉండవని అంతే కాకుండా నగదు ప్రోత్సాహం కూడా అందించాలని తీర్పు ఇచ్చిన విషయాన్ని వినోద్ కుమార్ గుర్తు చేసారు. వినోద్ కుమార్ వెంట జి డబ్ల్యూ ఎం సి కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, రాంమూర్తి పోలపల్లి, సత్యనారాయణ, ఆకారపు నాగ రాజు తదితరులు ఉన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు

- **జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని, కురవి మండలం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనాన్ని పరిశుభ్రంగా అందించాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని వంటచేసే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు వండిన వంటలను స్వయంగా తిని పరిశీలించారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రిన్సిపాల్ ,ఆర్సిఓ లు, నిత్యం గమనిస్తూ ఉండాలని అన్నారు.

# ఘనంగా విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు

- **ముఖ్య అతిథిగా హాజరై కళాకారులతో కలిసి త్యాగరాజ కీర్తనను ఆలపించిన కలెక్టర్ ప్రావిణ్య**




**హనుమకొండ, ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రం ఆడిటోరియంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విద్యారణ్య ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని సంగీత, నృత్య కార్యక్రమాల్ని నిర్వహించారు. త్యాగరాజ ఆరాధన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా పాల్గొని హైదరాబాద్ నుండి వచ్చిన కళాకారులతో పాటు స్థానిక కళాకారులు, కళాశాల అధ్యాపక బృందంతో కలిసి త్యాగరాజ కీర్తనను ఆలపించారు.అదే విధంగా హైదరాబాద్ కు చెందిన పలువురు కళాకారులతో పాటు స్థానిక కళాకారులు పలు త్యాగరాజ కీర్తనలు ఆలపించగా కలెక్టర్ తిలకించారు. స్థానిక కళాకారులతో పాటు హైదరాబాద్ కు చెందిన కళాకారులు త్యాగరాజ కీర్తనలను ఆలపించి సంగీత అభిమానులను అలరింపజేశారు. విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొన్న కళాకారులందరికీ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అభినందనలు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కళాకారులందరికీ స్వర్ణోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలియజేశారు. విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ నాడ్గౌడ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో కళాశాల అధ్యాపకులు భాస్కర్, అనుముల యోష , హైదరాబాద్ లోని తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓని విజయ్, తదితరులతోపాటు కళాకారులు, సంగీత అభిమానులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట అయ్యప్ప ఆలయంలో వైభవంగా ప్రాణప్రతిష్ఠ...

● ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి




**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** ఇల్లంతకుంట అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామ ఇచ్చారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం వైభవంగా నిర్వహించిన ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ అయ్యప్ప ఆలయ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. గురుస్వాములు, వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పార్టీ నాయకులు పసుల వెంకటయ్య, అంతగిరి వినయ్ కుమార్,మామిడి నరేష్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, మల్లేషం, కాసిపాక రమేశ్, శ్రీనివాస్, ఎం.రాజు,చిట్టి ప్రదీప్ రెడ్డి,మధు,యశ్వంత్, సాయివర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...



**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి (చింతలకుంటపల్లి) గ్రామంలో గడ్డం శశిధర్ రెడ్డి తన తల్లి దివంగత గడ్డం భూలక్ష్మి స్మారకార్థం నిర్మించతలపెట్టిన ఫంక్షన్ హాల్ కు మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం శశిధర్ రెడ్డి కుటుంబ సభ్యులతోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూంపల్లి రాఘవ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఉట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, అంతగిరి వినయ్ కుమార్, పసుల వెంకటి, మామిడి సంజీవ్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిల జోలికి వస్తే ఉపేక్షించం.. వేరే కులాలను కించపరచం..

● రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న దిష్టి బొమ్మ దగ్ధం

● అధ్యక్షుడు నాయిని శ్రీనివాసరెడ్డి





**బయ్యారం,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** కుల,మత తారతమ్యం లేకుండా తీన్మార్ మల్లన్న ను ఎం.ఎల్.సి గా గెలిపిస్తే రెడ్డిలపైన అక్కసు కక్కుతూ ఓడ దాటకకు ముందు బోడ మల్లయ్య, ఓడ దాటిన తర్వాత బోడి మల్లయ్య అన్న చందంగా తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) తెలంగాణ ఉమ్మడి, వరంగల్, ఖమ్మం,నల్గొండ గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి రెడ్డిల పై అనరాని మాటలు అనీ బీసీ నినాదం ఎత్తుకొని వర్గాల మధ్య చిచ్చు పెడుతున్నాడని ఇలాంటి వారికి రెడ్డిలు తగిన గుణపాఠం చెప్తారని రెడ్డి జాగృతి బయ్యారం మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం చేశారు.అతని మాటలపై నిప్పులు చెరిగారు. రెడ్డిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని, లేని ఎడల తీన్మార్ మల్లన్న తాటతీస్తామని రెడ్డి ఐక్యత సత్తా ఏమిటో రాబోయే రోజుల్లో మరింతగా చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూరం సుధాకర్ రెడ్డి, సోమిరెడ్డి రెడ్డి,కళింగ రెడ్డి, రామకృష్ణ రెడ్డి,రమేష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, నారాయణ రెడ్డి,ఉపేందర్ రెడ్డి, మారం శ్రీనివాస్ రెడ్డి,సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది స్వర్గీయ విష్ణుదాస్ శంకర్రావు కుటుంబానికి శాసనసభ్యులు డా. ఎం. సంజయ్ కుమార్ పరామర్శ

**జగిత్యాల,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది స్వర్గీయ విష్ణుదాస్ శంకర్రావు సతీమణి శ్రీమతి పద్మబాయి బుధవారం మృతి చెందారు.ఈ సందర్భంలో. జగిత్యాల శాసనసభ్యులు డా. ఎం. సంజయ్ కుమార్ వారి కుటుంబసభ్యులను శుక్రవారం పరామర్శించారు. చిన్న నాటినుండి ఈ కుటుంబంతో ఎంతో సాన్నిహిత్యంగా ఉండేవారమని శాసనసభ్యులు డా.ఎం.సంజయ్ కుమార్ గుర్తుచేసుకున్నారు. వెంట రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,సీనియర్ పాత్రికేయులు సిరిసిల్ల శ్రీనివాస్,దాసు,శ్రీనివాస్,గంగాధర్,తదితరులు ఉన్నారు.



# 10న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

● అందరూ భాగస్వామ్యం కావాలి: మండల అధికారులు




**ఖానాపూర్, ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్ మరియు డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలోజాతీయ నులిపురుగుల నివారణ దినం కార్యక్రమం సందర్భంగా మండల్ లెవెల్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ జరిగింది.ఈనెల 10వ తారీఖు నజాతీయ నులిపురుగుల నివారణ దినం (డి వార్మింగ్ డే )కార్యక్రమం ఉన్నందున అందరూ భాగస్వాములు కావాలని మీటింగ్ నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 10 మండలంలోని అన్ని అంగన్వాడి సెంటర్లలో స్కూల్స్, కాలేజీలలో ఉన్న ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని కోరారు. ఆల్బెండజోల్ మాత్రలు పెద్దలకు కానీ పిల్లల కానీ చాలా సురక్షితమైనవి అని అన్నారు.అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.డాక్టర్ జ్యోతి వైద్యాధికారి మాట్లాడుతూ కడుపులో నట్టలు ఉండడంవల్ల పిల్లలు పోషకాహారం ,రక్తహీనతలతో ఎప్పుడు అలసిపోతుంటారు ,శారీరక మానసిక అభివృద్ధిలోమందకొడిగా ఉంటారని,అందుకోసం, తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని కోరారు మాత్రను బాగా నమలాలి గొంతులు ఇరుక్కోకుండా శుభ్రమైన త్రాగునీరు అందుబాటులో ఉండాలి బాగా నమలక పోతే పూర్తి ప్రభావం చూపదని తెలిపారు.హాండ్స్ వాష్ అనేది చాలా ప్రధానమైన విషయం అని తెలిపారు.డిప్యూటీ తాసిల్దార్ ఇన్చార్జ్ ఎంపీడీవో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజా రాణి ఇన్చార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్ ఎంఈఓ శ్రీదేవి ఐసిడిఎస్ సూపర్వైజర్ వాసంతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి ,దేవిక స్టాఫ్ నర్స్,చిన్ని,ఫార్మసిస్టు శ్రీనివాస చారి స్టాఫ్ నర్స్ సబిత అన్ని సబ్ సెంటర్ల వైద్య సిబ్బంది కనక లక్ష్మి పరోషిని సునీత రజిత జ్యోతి వినోద రమాదేవి విజయ ,విజయ రాణి ,రమ్య ,మోక్ష మేరీ ,భాస్కర్ ,హరికిషన్ పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం మాత రమబాయి అంబేద్కర్: సింగూరు పూర్ణిమ పాండు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కూకట్ పల్లి న్యూస్ దయర్ గూడా అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో మాత రమబాయి అంబేద్కర్ 127వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బేగారి యాదమ్మ, మాదరి ఊర్మిళ, పోతురాజు శోభ, బొట్టు శ్యామల, ఎడ్ల మాధవి, బండ చందన, సిరగని లహరి, పసులది లక్ష్మమ్మ, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సింగూరు పూర్ణిమ పాండు తో వారం రోజుల నుండి పాల్గొని జయంతి నీ విజయవంతం చేసిన మహిళా మూర్తులు, బేగారి యాదమ్మ మహనీయులు విగ్రహాలకు పూలమాలలు వేసి ఆశీస్సులు. తీసుకోవడం జరిగింది. అనంతరం అంబేద్కర్ వాది సింగూరు పాండు మాట్లాడుతు తల్లి రామబాయి ఒక నిశబ్ద విప్లవణి సృష్టించి భారత దేశానికీ రాజ్యాంగం రూపంలో అంబేద్కర్ ను మనకందించరు, అందుకే ముందు మన ఇంటి నుండే మార్పు జరగాలి, మహనీయులు చేసిన త్యాగలను మనం ఎల్లా వేళలా స్మరిస్తూనే ఉంటూ జ్ఞాన దీపం వెలిగించలని అన్నారు. ఈ సందర్భంగా రామబాయి అంబేద్కర్ డాక్టర్,,బి,ఆర్, అంబేద్కర్ తో చెప్పిన విషయాలను ఈ క్రింది విదంగా గుర్తుచేశారు, చుడండి సాహెబ్! మీరు నా ఎడు కోట్ల పిల్లల గురించి శ్రద వహించండి,మీరు వారికి సేవ చేయడమే మీ లక్ష్యం. మహోన్నతమైన ఆ దారి నుండి మీరు ఏనాడు ప్రక్కకి తప్పుకో వద్దు. వారికీ గౌరవ మర్యాదల్ని కల్పించాల్సిన అవసరం ఉన్నది.అతిథులుగా కూకట్ పల్లి సర్కిల్ దళితుల ఐక్యవేదిక అధ్యక్షులు ఎడ్ల ప్రభాకర్ అలాగే పూర్వ పెద్దలు ఎడ్ల సదానందం, యాదయ్య లు పాల్గొని ఆ మహా తల్లికి నివాళులు అర్పించరు.ప్రత్యేక ఆహ్వానితులు ధర్మ సామాజ్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని తల్లి చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో కార్యనిర్వాహక సభ్యులు దళితరత్న మద్దెల గిరి, పోతురాజు రమేష్ అంబేద్కర్ సంగం సభ్యులు గుణగుంట పెద్ద యాదగిరి, గుణగుంట చిన్న యదగిరి, మాదరి పవన్, బాయిర్ హరిబాబు తదితరులు పాల్గొని తల్లికి ఘన నివాళులు అర్పించరు.కాంగ్రెస్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, అనంత నాగరాజు లు పాల్గొని వారం రోజుల జయంతి వారోత్సవాలకు ముగింపు పలికారు.

# ఘనంగా జ్యోతి హైస్కూల్ స్పోర్ట్స్ మీట్



**జగిత్యాల,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):**పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ విద్యార్థులకు స్థానిక గీతా విద్యాలయం క్రీడా ప్రాంగణంలో స్కూల్ ఒలంపిక్స్ పేరిట వార్షిక స్పోర్ట్ మీట్ నిర్వహించారు. దీనిలో భాగంగా ఎలైట్స్, ఎక్సపెర్ట్స్, మాస్టర్స్ , నోబెల్స్ అనే నాలుగు గృహాల విద్యార్థులు మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాఠశాల బ్యాండ్ తో అతిథి లకు గౌరవ వందనం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి డా. భోనగరి నరేష్ జాతీయ జెండాను ఎగురవేయగా, పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు స్పోర్ట్స్ జెండా ను ఎగుర వేశారు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులచే క్రీడా జ్యోతి నీ వెలిగించి లాంఛనంగా క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి భోనగిరి నరేష్ మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులు మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉంటారని, రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి లో ప్రతిభ కనబరిచిన జ్యోతి స్కూల్ విద్యార్థులను అభినందించారు. డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వార్షిక స్పోర్ట్ మీట్ నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ దీనిద్వారా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అదే విధంగా జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బీయ్యల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు,అజిత , రజిత , ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యలమ్మ తల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్టపన






**కొత్తగూడ,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** కొత్తగూడ మండలంలోని రాంపూర్ జంగావానిగూడెం నేతకానీ కాలనీలో నేతకానీ సంఘం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్టపన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభంగా నృత్యలు చేస్తూ ఆనందోత్సవాలతో జరిగింది. అనంతరం ఆడపడుచుల అమ్మవారికి బోనాలు సమర్పించి యట పోతూలతో పోతూ రాజు కు బలి ఇచ్చి వైభవంగా జరిపారు.ఈ కార్యక్రమంలో నేతకానీ కుల సంఘము పెద్దలు, సభ్యులు, మహిళలు, పిల్లలు, పెద్దలు, నేతకానీ బంధువులు,ఆడపడుచులు,అల్లుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# బీరన్న దేవాలయం భూమి పూజా కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి..

**గీసుకొండ,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలి చర్ల గ్రామంలో నిర్వహించిన బీరన్న దేవాలయం భూమి పూజ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. బీరన్న స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరారు.

# గడ్డివాము దగ్ధం... 60వేల ఆస్తినష్టం

**హుజూర్ నగర్,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** హుజూర్ నగర్ పట్టణం లో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన చోటుచేసుకుంది. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ సుందరయ్య నగర్ కాలనీ కూ చెందిన పర్వత వీరాస్వామి పశు వుల కోసం గడ్డిని నిల్వచేశాడు. గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాములకు నిప్పుంటించడంతో మంటలు అంటుకున్నాయి ఈ విషయాన్ని హుజూర్ నగర్ అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పివే శారు. అయితే అప్పటికే గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. దాదాపు రూ.60వేల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు వీరస్వామి వాపో యాడు. తనకు గిట్టని వ్యక్తులు మంటలు అంటించారని అను మానం వ్యక్తంచేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపాడు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి..

**పరకాల,ఫిబ్రవరి 07(తెలంగాణ తెలుగు):** పరకాల నియోజకవర్గం సంగెం మండలం తీగరాజు పల్లి గ్రామంలో బాలవికాస వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బాల వికాస వారి సేవలు అభినందనీయమని, పరకాలలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. బాల వికాస కేంద్రంతో తనకు గత కొద్ది సంవత్సరాలుగా అనుబంధం ఉందని, వారు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లు, మహిళలను చైతన్యమంతులను చేయడంలో బాల వికాస కేంద్రం ముందుంటుందని, మహిళల ఆర్థికాభివృద్ధికి సంస్థ నిర్వాహకులను కృషి చేయడం అభినందనీయమన్నారు. బాలావికాస కేంద్రం ద్వారా రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవలందించాలని తెలిపారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# దిగ్భ్రాంతికరం, ప్రమాదకరం



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నెల 4వ తేదీన చేసిన ఒక ప్రకటన ప్రపంచం అంతటా పెద్ద సంచలనం రేపుతున్నది. అదేమిటో ముందుగా చూసి తర్వాత వివరాలలోకి వెళదాము. ఆయన ఆ రోజున మీడియా సమావేశంలో మాట్లాడుతూ అన్నది ఈ విధంగా ఉంది. గాజా నుంచి పాలస్తీనా ప్రజలను పూర్తిగా ఇతర దేశాలకు తరలిస్తారు. వారిని వీలైతే ఒకే ప్రాంతంలో, వీలుకానట్లయితే వేర్వేరు ప్రాంతాలకు. ఆ తరలింపు శాశ్వత ప్రాతిపదికపై జరుగుతుంది. అందుకోసం అవసరమైతే అమెరికన్ సేనలను నియోగిస్తారు. పాలస్తీనా, ఇజ్రాయెల్ యుద్ధ కారణంగా ఇతర దేశాలకు శరణార్థులుగా వెళ్లి, కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ఇప్పుడిప్పుడే తిరిగి వస్తున్న గాజా ప్రజలను ఇక రానివ్వరు.ఆ ప్రాంతాన్ని అమెరికా శాశ్వత లేదా దీర్ఘకాలిక ప్రాతిపదికపై స్వాధీనం చేసుకుంటుంది. అక్కడ ప్రస్తుతం గల శిథిలాలను, మందు పాతరలను, ఆయుధాలను తొలగిస్తుంది. తర్వాత గాజాను ఒక మంచి బీచ్ రిసార్టుగా తయారు చేస్తుంది. అక్కడ మంచి వినోద విహారాలతోపాటు చాలా ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. పాలస్తీనియన్లు కోరుకున్న పక్షంలో ఇతరులతోపాటు వారు కూడా కొందరుండి పనులు చేసుకోవచ్చు. ఆ విధంగా అందరికీ అది ఒక టూరిజం మక్కా వంటిదవుతుంది. ఉద్యోగాల మక్కాగా మారుతుంది.ఇదంతా ఎవరికైనా నమ్మశక్యంగా తోచకపోతే మరొకసారి చదవండి. ప్రతి మాట ట్రంప్ అన్నదే. అంతా రికార్డు అయిందే. దీనికిదే ఒక విశేషం కాగా, ట్రంప్ ఈ ప్రకటనలను ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ తన సరసన కూర్చుని ఉండగా మరీ చేసారు. ఆయన ట్రంప్ చెప్తున్నది వింటూ చిరునవ్వులు చిందించినట్లు మీడియా రిపోర్టు చేసింది. ట్రంప్ తర్వాత నెతన్యాహూ మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుని పథకం "చరిత్ర గతినే మార్చివేయగల" దన్నారు. ఆ దిశలో ప్రయత్నాలు జరగాలన్నారు. ట్రంప్ జనవరి 20న బాధ్యత స్వీకరించిన తర్వాత అమెరికాకు వెళ్లి తనను కలిసిన మొదటి విదేశ నాయకుడు నెతన్యాహూ. మీడియా సమావేశానికి ముందేవారి మధ్య గాజా భవిష్యత్తుపై చర్చలు జరిగి ఇటువంటి ఏకాభిప్రాయానికి వచ్చి ఉంటారనుకుంటే పొరపాటు ఉండకపోవచ్చు. ఇందుకు సంబంధించి రంగాన్ని సిద్ధం చేసేందుకు కావచ్చు నెతన్యాహూ తన తిరిగి రాకను వాయిదా వేసుకున్నారు.గాజా పట్ల, పాలస్తీనా విషయమై ట్రంప్ వైఖరి క్రమంగా మారుతూ రావటం గురించి కొంత చెప్పుకోవాలి. రిపబ్లికన్లు, డెమోక్రాట్లలో ఎవరు పాలించినా అమెరికా విధానం పాలస్తీనా, ఇజ్రాయెల్ అనే రెండు స్వతంత్ర దేశాల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటూ వచ్చింది. ఈ విషయమై మాట్లాడటం తప్ప అమెరికా ఎప్పుడూ చిత్తశుద్ధి చూపకపోవటం నిజమే అయినప్పటికీ కనీసం ఒక విధానంగా ఆ మాట చెప్తూ వస్తున్నది. గాజా, ఇజ్రాయెల్ మధ్య ఇటీవలి కాల్పుల విరమణ ఒప్పందం అమెరికా జోక్యంతోనే జరిగి, గాజా పౌరులు అక్కడకు తిరిగి వెళ్లటం మొదలైంది. బందీల విడుదల సాగుతున్నది. ఒప్పందం జరిగినపుడు రిపబ్లికన్లు అధికారంలో లేకపోయినా, బైడెన్ తీసుకున్న చొరవను ట్రంప్ కూడా బలపరచారు. ఒప్పందంలో మొదటి దశ అమలు సజావుగా జరిగిపోయి, ఇక రెండవ దశ గురించి చర్చలు జరగనుండగా అందుకోసం పాలస్తీనియన్లతోపాటు ప్రపంచమంతా ఎదురుచూస్తున్నది. సరిగా ఆ స్థితిలో ట్రంప్ ఈ విపరీతమైన ప్రకటన చేసారు.అయితే కొని విషయాలు చెప్పుకోవాలి. ఒక విపత్తు సంభవించటానికి ముందు ఒకోసారి కొన్ని ముందస్తు సూచనలు కనిపిస్తాయంటారు. అవి ఒకోసారి నిజంకావచ్చు లేదా కాకపోవచ్చు. అదే పద్ధతిలో గాజా విషయమై ట్రంప్ నుంచి అనుమానించదగిన సూచనలు కొన్ని కనిపిస్తూ వచ్చాయి. యుద్ధం వల్ల గాజా అంతటా శిథిలాలు, ఆయుధాలు నిండిపోయాయని, వాటిని తొలగించి, అవసరమైన నిర్మాణాలు చేపట్టి, తిరిగి నివాసయోగ్యం చేసేందుకు అక్కడి ప్రజలు "తాత్కాలికంగా" ఈజిప్టు, జోర్డాన్ వంటి దేశాలకు తరలివెళ్లటం అవసరం కావచ్చునని మొదట అన్నారు. పునర్నిర్మాణానికి ఎన్ని నిధులు, ఎంత కాలం కావచ్చునో అంచనాలు సంపాదించారు. అందుకోసం తాము సహాయం చేయగలమని, అరబ్ దేశాలు కూడా చేయాలని అన్నారు. ఆ మాట నెతన్యాహూ తోనూ అన్నారో లేదో తెలియదు గాని, ఆయన విడిగా మాట్లాడుతూ తమకు అందులో ఆసక్తి లేదన్నారు.ఆ తర్వాత నుంచి ట్రంప్ వైఖరి క్రమంగా మారటం మొదలైంది. గాజా ప్రజలు స్వల్ప కాలానికి గాక దీర్ఘ కాలానికి వెళ్లటం అని, ఇపుడు 4వ తేదీన శాశ్వతంగా అని వాదించారు. గాజా శరణార్థులు ఇప్పటికే లక్షలాది మంది ఈజిప్టు, జోర్డాన్‌లలో ఉండగా, వారు మరింత మందిని తీసుకోవాలన్నారు. అందుకు వారు నిరాకరించగా, తీసుకు తీరవలసిందేనని, తీసుకోగలరన్న నమ్మకం తమకుందని, అందుకు ఒప్పించగలనని ఇపుడు మాట్లాడుతున్నారు. గాజా పునర్నిర్మాణానికి అరబ్ రాజ్యాలు నిధులివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇతర దేశాలలో గాజా ప్రజలు స్థిరపడేందుకు కూడా ఈ దేశాలు నిధులివ్వాలంటున్నారు. మరొక వైపు, ఇజ్రాయెల్ హత్యాకాండకు నిరసనగా అమెరికాలో ప్రదర్శనలు చేసిన విద్యార్థులను, ఇతరులను స్వదేశాలకు పంపివేయటం మొదలు పెట్టారు. ఈ చర్య వాక్ స్వాతంత్ర్య చట్టాలకు విరుద్ధమనే విమర్శలను లెక్కచేయటం లేదు. గాజాపై ప్రయోగానికి రెండు వేల పౌండ్ల భారీ ఉక్కు గోళాల సరఫరాను బైడెన్ చివరి దశలో నిలిపివేయగా, ఆ చర్యను ట్రంప్ చేసారు. మరొక బిలియన్ డాలర్ల ఆయుధాల అమ్మకానికి ఉత్తర్వు చేసారు. గాజాలో చెక్ పోస్టుల నిర్వహణకు అమెరికన్ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీని నియమించారు. ఇవన్నీ ఇంతగా పేర్కొనటం ఎందుకంటే, పూర్తిగా ఇజ్రాయెల్ అనుకూలుడు, పాలస్తీనా వ్యతిరేకి అనే పేరు గతం నుంచీ ఉండి, ప్రస్తుత యుద్ధకాలమంతా అదే వైఖరి చూసిన ఆయన, ఆ సమస్యను పరిష్కరించ గలనంటూ అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో కొంత నటించారు. రెండు దేశాల సూత్రమంటూ కూడా మాట్లాడారు.అటువంటిది, బాధ్యతలు స్వీకరించిన సరిగా రెండు వారాలకు అంతా తలకిందులు చేసారు. ఆయన చెప్పినవన్నీ స్వయంగా అమెరికా విధానాలతోపాటు, ఐక్యరాజ్య సమితి తీర్మానాలకు, జెనీవా కన్వెన్షన్ (ఏ పౌరులను కూడా బలవంతంగా మరొక చోటికి తరలించరాదన్నది) తో సహా అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమైనవి. ట్రంప్ ప్రకటన తర్వాత అమెరికన్ పత్రికలలో వెలువడుతున్న కథనాలను బట్టి చూడగా, స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన ఆయన, మరికొందరు వ్యాపారులతో కలిసి ఈ పథకం వేసినట్టు అర్థమవుతున్నది. పాలస్తీనాలో రెండవ భాగమైన వెస్ట్ బ్యాంక్ పరిస్థితిని కూడా ఇక్కడ చూడాలి. రెండు భాగాలనూ ఆక్రమించుకుని ఇజ్రాయెల్‌లో విలీనం చేయాలన్నది నెతన్యాహూతో పాటు ఇజ్రాయెల్‌లోని తీవ్ర జాతీయవాద జియోనిస్టు పార్టీల ఆలోచన. ఆ ప్రకారం ప్రస్తుత యుద్ధాన్ని అనువుగా చేసుకుంటూ గాజాలో వీలైనంత మందిని హతమార్చి తక్కిన వారిని అక్కడి నుంచి తరిమివేయగలమంటూ ఈ వర్గాలు గతం నుంచే చెప్తున్నాయి. ఇక వెస్ట్ బ్యాంక్ అంటూ ప్రత్యేకంగా ఏమీ లేదని, అది ఇజ్రాయెల్‌లో అంతర్భాగమని కూడా వాదిస్తున్నారు.ఇందుకు ట్రంప్ మద్దతు తన మొదటిపాలనా కాలం నుంచి ఉంది. అందుకే, ఇజ్రాయెల్ తన రాజధానిని టెల్‌అవీల్ నుంచి వెస్ట్ బ్యాంక్‌లోని జెరూసలేంకు మార్చగా, ఐక్యరాజ్య సమితితో సహా తక్కిన ప్రపంచమంతా తిరస్కరించినా ట్రంప్ ప్రభుత్వం అపుడు గుర్తించింది. ఇపుడు తాజాగా ట్రంప్ తన సమితి రాయబారిగా నియమించిన ఎలీజ్ స్టెఫానిక్, ఇజ్రాయెల్‌కు వెస్ట్‌బ్యాంక్‌పై బైబిల్ కాలం నుంచి హక్కులున్నాయంటూ వాదించింది. ఈ 4వ తేదీ నాటి మీడియా సమావేశంలో వెస్ట్‌బ్యాంక్ గురించి ప్రస్తావించక పోవటానికి అర్థం ఏమై ఉంటుంది? గాజాను అమెరికా, వెస్ట్ బ్యాంక్‌ను ఇజ్రాయెల్ ఆక్రమించటమే వారి ఉమ్మడి వ్యూహమని భావించకుండా ఉండగలమా? పైగా, వెస్ట్ బ్యాంక్‌లో అంతర్జాతీయ చట్టాలకు, సమితి తీర్మానాలకు విరుద్ధంగా ఇప్పటికే 70,000 మందికి పైగా యూదు సెటిలర్లను స్థిరపరచారు. వారి కాలనీలు ఇంకా విస్తరిస్తున్నాయి. అక్కడి సెటిలర్లు ఇజ్రాయెలీ సేనల మద్దతుతో సాగించని అత్యాచారాలు లేవు. పాలస్తీనియన్లకు ఎవరి నుంచి ఏ రక్షణా లేదు.పాలస్తీనియన్లతో నామమాత్రంగా నడిచే పాలస్తీనా అథారిటీ ప్రభుత్వం (అరాఫాత్ స్థాపించిన పిఎల్ఓ పార్టీ ప్రభుత్వపు అవశేషం), అమెరికా, ఇజ్రాయెల్‌ల కీలుబొమ్మగా మారింది. పూర్తి అసమర్థత, అవినీతితో కనీసం గాజా మారణకాండను ఖండించలేని దుస్థితిలో మిగిలి ఉంది. అయినప్పటికీ, గాజాలో హమాస్ అంతమైతే అక్కడ కూడా పాలించాలనే ఉత్సాహం చూపుతున్నది. ఆ మేరకు అమెరికా, యూరప్‌తో పాటు, హమాస్ మిలిటెన్సీ అంటే సరిపడని అరబ్ దేశాల మద్దతు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నది. ఈ పరిస్థితుల మధ్య ఇపుడు ఉన్నట్లుండి ట్రంప్ తన కొత్త పథకాన్ని ముందుకు తెచ్చారు. అది చతురోపాయాల ద్వారా అమలుకు వచ్చిన పక్షంలో అందుకు పర్యవసానంగా ఇక గాజా, వెస్ట్ బ్యాంక్‌లతో సహా అసలు పాలస్తీనా అనేదీ ఉండదు. ఇటువంటి ప్రతిపాదనను ఇంత బాహాటంగా అమెరికన్ అధ్యక్షులెవరూ చేయలేదు. ట్రంప్ వ్యూహంలో ఒక భాగం, మధ్యధరా సముద్ర తీరాన గల గాజాలో తమ సైనిక, వైమానిక స్థావరాలను ఏర్పాటు చేయటం కూడానని అర్థమవుతూనే ఉన్నది.ఆయన ఆలోచనను హమాస్, పాలస్తీనా అథారిటీ, హెజ్బొల్లాతోపాటు అరబ్ దేశాలు, రష్యా, చైనాలే గాక జర్మనీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, టర్కీ వంటి నాటో దేశాలు కూడా వెంటనే తిరస్కరించాయి. అమెరికన్ సెనేటరలో డెమోక్రాట్లతో పాటు కొందరు రిపబ్లికన్లు సైతం ఖండించటం విశేషం. ఐక్యరాజ్య సమితి ఇది ఎంతమాత్రం తగని ఆలోచన అన్నది. పాలస్తీనా స్వతంత్ర దేశంగా ఏర్పడనంత వరకు తాము ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు నెలకొల్పు కొనబోమని సౌదీ అరేబియా మరొక మారు స్పష్టం చేసింది. అయినా అరబ్ దేశాలకు తాను నచ్చజెప్పగలనంటూ ఒక విలేఖరికి సమాధానమిచ్చారు ట్రంప్. వివిధ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్నపుడు, ఆయన ఆలోచనలు నెరవేరే అవకాశం కనిపించటం లేదు. అయినప్పటికీ అటువంటి పథకం వేయటమన్నదే ఎంత దుర్మార్గమైనదో చెప్పనక్కరలేదు. తమ దేశం కోసం 76 సంవత్సరాలుగా రక్త తర్పణలు చేస్తున్న పాలస్తీనీయన్లు ఇందుకు ఎట్టి పరిస్థితులలోను అంగీకరించరు.

# 'ఉపాధి'కి తీవ్ర నిధుల కొరత



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తీవ్రమైన నిధుల కొరత వెంటాడుతున్నది. 2024- 25 బడ్జెట్లో కేటాయించిన నిధులను విడుదల చేయటంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ఒక వైపు గ్రామీణ ఉపాధి హామీ పనులకు నిధులు పెంచాలని డిమాండు ఉన్నప్పటికీ అదనంగా నిధులు కేటాయించకపోగా.. గత బడ్జెట్లో పెట్టిన నిధులను కూడా విడుదల చేయటంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి ఎలాంటి అదనపు కేటాయింపులు జరగలేదు. ఫలితంగా కార్మికులకు వేతనాల చెల్లింపులు అసాధారణ జాప్యం జరుగుతున్నది.విశ్వసనీయ సమాచారం ప్రకారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఈ పథకం కింద వేతనాల కోసం రూ. 4315 కోట్లు ఇవ్వాల్సి ఉంది. అందుకోసం నిధుల బదిలీ ఆదేశాలు (ఎఫ్‌టిఒ) జారీ చేశారు. ఉపాధి హామీ చట్టంలోని సెక్షన్ 3(3) ప్రకారం దినసరి వేతనాలను వారానికి ఒకసారి చొప్పున అందజేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఆలస్యమైనా పని పూర్తయిన తర్వాత పక్షం రోజులు దాటకూడదు. ఉపాధి పథకానికి మెటీరియల్ రూపంలో కేంద్రం తన వాటాగా రూ. 5715 కోట్ల బకాయి పడింది. ఉపాధి పనులకోసం ఉపయోగించే సామగ్రి కొనుగోలుకు అయ్యే వ్యయంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరించాల్సి ఉంటుంది. కేంద్రం తన వాటాను విడుదల చేయడంలో జరుగుతున్న జాప్యం కారణంగా భవిష్యత్ ప్రాజెక్టులపై ప్రభావం పడుతుంది.మెటీరియల్ ఖర్చును చెల్లించడంలో జరుగుతున్న నిరంతర జాప్యం ఫలితంగా ముడిసరుకును సరఫరా చేసే స్థానిక సరఫరాదారులు విముకుత చూపుతున్నారు. 2024 సంవత్సరం బడ్జెట్లో ఉపాధి పథకానికి ప్రభుత్వం రూ. 86 వేల కోట్లు కేటాయించింది. అదనంగా నిధులు కేటాయించాలని గ్రామీణాభివృద్ధి శాఖ నుండి పలు విజ్ఞాపనలు వచ్చినప్పటికీ ఆర్థిక శాఖ పట్టించుకోలేదు. పథకానికి తక్కువ నిధులు కేటాయించడం పై విమర్శలు చెలరేగడంతో ప్రభుత్వం స్పందిస్తూ ఇది డిమాండ్‌ను బట్టి నడిచే పథకమని అవసరమైనప్పుడు అదనపు కేటాయింపులు జరుపుతామని తెలిపింది. ఉదాహరణకు 2020- 21 ఆర్థిక సంవత్సరంలో.. అంటే కోవిడ్ సమయంలో కార్మికులు పెద్ద సంఖ్యలో నగరాల నుండి స్వస్థలాల బాటపట్టారు.ఆ సమయంలో ప్రభుత్వం పథకానికి కేటాయింపును రూ. 61,500 కోట్ల నుండి రూ.1,11,500 కోట్లకు పెంచింది. ఆ తర్వాత తగ్గిస్తూ వస్తుంది. బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉండటంతో కృత్రిమంగా డిమాండు తగ్గుతుందని పథకాన్ని నిశితంగా పరిశీలిస్తున్న నిపుణులు, హక్కుల కార్యకర్తలు, ప్రజా సంఘాలు పూర్తిస్థాయి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో ఎన్నో ఏండ్లుగా పని చేస్తున్న ఉద్యోగులకు వేతనాలు పెంచడం లేదు. వేతనాలు పెంచాలని కోరుతూ విజ్ఞప్తులు, ఆందోళనలు చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వంలో వేతనాలు పెంచాలని కోరుతూ సమ్మె చేసిన 7,500 మంది ఫీల్ అసిస్టెంట్‌లను ఉద్యోగాల నుంచి తొలగించింది. తిరిగి రెండున్నర సంవత్సరాల తర్వాత 2023 ఎన్నికల ముందు తిరిగి వారిని పనిలోనికి తీసుకున్నారు. కానీ వేతనాలు పెంచలేదు.రాష్ట్రంలో ఉపాధి హామీ స్కీంలో రాష్ట్ర వ్యాప్తంగా 12,500 మంది టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్ మొదలగువారు పని చేయుచున్నారు. వీరికి నవంబర్ నెల నుంచి జీతాలు రావడం లేదు. ఈ స్కీమ్‌లో గత 18 సంవత్సరాల నుంచి పని చేస్తున్నప్పటికీ కనీస వేతన విధానం, పే స్కేలు లేదు. వీరిలో చాలామంది రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్నారు. ఈ మధ్యకాలంలో కొంతమంది చనిపోయారు. అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నప్పటికీ మాకు గుర్తింపు లేదని, నెలకు జీతాలు రాక, అప్పులతో ఆత్మహత్యలు కూడా చేసుకున్న వారు ఉన్నారని సిబ్బంది ఆందోళన వెలిబుచ్చుతున్నారు. మొదటిసారిగా 2016 వేతనాలు పెంచినారని ప్రస్తుతం ఫీల్ అసిస్టెంట్స్‌కు రూ.12 వేలు మాత్రమే ఇస్తున్నారని.. అది గత మూడు నెలలుగా వేతనాలు అందలేదని తెలుపుతున్నారు.మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఉపాధి హామీ ఉద్యోగులు 606 మండలాల్లోని ఎంపిడిఓలకు వినతి పత్రాలు సమర్పించారు. పెండింగ్ వేతనాలతో పాటు వేతన సవరణ, పే స్కేల్స్ ఇవ్వాలని కోరుతూ ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు ఉపాధి హామీ ఉద్యోగుల సంఘం ఐకాస ప్రకటించింది. ఉపాధి హామీ పనులలో మెటీరియల్ కాంపోనెంటుకు 40 శాతం, లేబర్ కాంపోనెంట్‌కు 60 శాతం కేటాయిస్తూ, మెటీరియల్ కాంపోనెంటులో 5 శాతం ఉద్యోగుల వేతనాలకు కేటాయిస్తున్నారు. 10 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సింది, కేంద్రం నుంచి వచ్చే నిధులు సకాలంలో విడుదల కాకపోవటంతో పనులు పూర్తిగా కాకపోవడం.. అందులో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు సకాలంలో ఇవ్వలేకపోతున్నామని గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రకటిస్తుంది.

– ఉజ్జిని రత్నాకర్ రావు, 94909 52646

# స్మార్ట్ వ్యవసాయంతో అధిక లాభాలు

వ్యవసాయ క్షేత్రంలో నీరుపెట్టాలంటే ఇంటి నుండి లేదా మనం ఎక్కడ ఉన్నా కూడా మోటర్ వేసి నీరు పెట్టవచ్చు. మందు కొట్టాలన్నా మనం ఎక్కడో ఉండి కూడా ఆపరేట్ చేయవచ్చు. ఇలా మన మొబైల్లో సాఫ్ట్‌వేర్‌ను డౌన్‌లోడ్ చేసుకుని డిజిటల్ వ్యవసాయం చేస్తూ అనేక లాభాలను రైతులు అర్జిస్తున్నారు. వివిధ పంటలకు మందులను పిచికారి చేయడం, నీరు కట్టడం, ఔషధాలను వేయడం, వరినాటు నాటడం, కలుపు తీయడం, పాలు పితకడం వంటి వాటిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అతి సులభంగా చేస్తున్నారు రైతులు. ప్రపంచంలో నేడు అత్యంత ముఖ్యమైన సమస్య ఆహార సరఫరా. గత 35 ఏళ్లలో జనాభా పెరుగుదల రేటు కంటే ఆహార డిమాండ్ రెండింతలు పెరిగింది.వాస్తవానికి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం ప్రపంచ జనాభాలో దాదాపు 10% లేదా 815 మిలియన్ల మంది ప్రజలు పోషకాహార లోపంతో ఉన్నారు. చురుకైన, ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి తగినంత ఆహారం లేదు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తృతమైంది. రైతులకు అనేక విధాలుగా సహాయం చేసింది. మెరుగైన సాంకేతికతలను స్వీకరించడం వల్ల పంటల ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగింది. ఇది ఉత్పత్తి ఖర్చును తగ్గించడంలో కూడా సహాయపడింది. ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో ఉపయోగించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. సాంకేతికత వినియోగం కూడా వ్యవసాయ ప్రక్రియను సులభతరం చేసింది. వ్యవసాయ సాంకేతికత వేల సంవత్సరాల నాటిది. ఏదిఏమైనప్పటికీ మెరుగైన ప్రణాళిక, చురుకైన నిర్వహణ ద్వారా పంట దిగుబడిని పెంచడానికి వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం దీని ప్రాథమిక దృష్టి.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం, 08 ఫిబ్రవరి 2025



# గంభీర్‌తో రోహిత్ మంతనాలు..



ఇంగ్లాండ్ తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్ లో తొలి మ్యాచ్ లో గెలిచి భారత్ శుభారంభం చేసిన సంగతి తెలిసిందే. నాగపూర్ లో జరిగిన ఈ మ్యాచ్ లో నాలుగు వికెట్లతో గెలిచింది. శుభమాన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ అర్ధ సెంచరీలతో సత్తా చాటడంతో సునాయాసంగా ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో గెలవడంతో ఈనెల 19 నుంచి జరిగే ఐసీసీ చాంపియన్స్ టోర్నీ సన్నాహకాలను మెరుగ్గా ప్రారంభించినట్లు అయింది. ఇక మ్యాచ్ ముగిశాక భారత కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఏదో దీర్ఘంగా మాట్లాడుకుంటూ కనిపించారు. గంభీర్ ఏదో అడుగుతూ సీరియస్ గా హిట్ మ్యాన్ వైపు చూస్తుంటే, రోహిత్ అతనికి వివరణ ఇస్తున్నట్లు కనిపిస్తోంది. సోషల్ మీడియాలో ఈ సంఘటనకు సంబంధించిన క్లిప్పింగ్ వైరలైంది. ఈ వీడియోపై తమదైన శైలిలో కామెంట్లు పెడుతూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక 51 సెకండ్లపాటు ఉన్న ఈ వీడియలో గంభీర్, రోహిత్ ఏం మాట్లాడారో అర్థం కావడం లేదు. కానీ, మ్యాచ్ కు సంబంధించిన విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇక ఎన్నో ఆశలతో నాగపూర్లోకి అడుగు పెట్టిన అభిమానులను రోహిత్ మరోసారి నిరాశ పర్చాడు. కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ కు చేరాడు. గతేడాది ద్వితీయార్థం నుంచి బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగిన టెస్టు సిరీస్ లలో రోహిత్ విఫలమయ్యాడు. ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ వరకైనా గాడిన పడతాడని ఆశించిన అభిమానులకు చుక్కెదురైంది. ఈ సిరీస్ లో తను సత్తా చాటడం అత్యవసరం. లేకపోతే చాలా ఒత్తిడితో మెగాటోర్నీలో బరిలోకి దిగాల్సి ఉంటుంది. అక్కడా విఫలమైతే తన అంతర్జాతీయ కెరీర్ కు ఎండ్ పడే అవకాశముంది. ప్రత్యేకమైన వ్యూహంతోనే అక్షర్ పటేల్ ను బ్యాటింగ్ ఆర్డర్లో ముందు పంపించామని మ్యాచ్ అనంతరం రోహిత్ తెలిపాడు. స్పిన్నర్లు బౌలింగ్ చేస్తున్న వేళ ఇద్దరు లెఫ్టాండర్లు ఉండాలని భావించామని, అందుకే అక్షర్ ను ముందు పంపించామని పేర్కొన్నాడు. తనకు అప్పగించిన పనిని అద్భుతంగా అక్షర్ పూర్తి చేశాడని, అయ్యర్ వికెట్ కోల్పోయి జట్టు ఒత్తిడిలో ఉన్న టైంలో తను అద్భుతంగా ఆడాడని కితాబిచ్చాడు. గిల్, అక్షర్ కలిసి సెంచరీ భాగస్వామ్యంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇక చాలాకాలం తర్వాత వన్డేలు ఆడామని, తొలి మ్యాచ్ లోనూ శుభారంభ దక్కడంపై రోహిత్ ఆనందం వ్యక్తం చేశాడు. ఆరంభంలో ఇంగ్లాండ్ జోరుమీదున్నప్పటికీ, తాము పుంజుకున్నామని పేర్కొన్నాడు. ఇక చాంపియన్స్ ట్రోఫీకి వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఇదే తరహా ఆటతీరును ప్రదర్శించాలని సహచరులకు సూచించాడు. తొలి వన్డేలో గెలిచిన భారత్ 1–0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డే కటక్ వేదికగా ఆదివారం జరుగుతుంది.



# వాళ్లు ప్రేమగా కేన్ మామ అని పిలుస్తుంటే భలే బాగుండేది!

● కేన్ విలియంసన్ కీలక వ్యాఖ్యలు

తెలుగువాళ్లకు అంత ఈజీగా ఎవ్వరూ నచ్చరు, ఒక్కసారి నచ్చితే మాత్రం అస్సలు వదలరు. తెలుగువాళ్ల అభిమానం చురగొన్న క్రికెటర్లలో డేవిడ్ వార్నర్, కేన్ విలియంసన్ ముందు వరుసలో ఉంటారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకి కెప్టెన్సీ చేసిన ఈ ఇద్దరూ, తెలుగువాళ్లకు ఎంతో చేరువయ్యారు. అయితే టీమ్ మేనేజ్‌మెంట్‌తో గొడవల కారణంగా డేవిడ్ వార్నర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కి దూరం కాగా, ఫామ్ కోల్పోయిన కేన్ విలియంసన్‌ని ఆరెంజ్ ఆర్మీ రిటైన్ చేసుకోలేదు.. 2025 మెగా వేలంలో డేవిడ్ వార్నర్‌తో పాటు కేన్ విలియంసన్ కూడా అమ్ముడుపోని ప్లేయర్ల లిస్టులో చేరాడు. అలాగే సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కి ఆడిన జానీ బెయిర్‌స్టో కూడా ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో అమ్ముడుపోలేదు.ప్రస్తుతం కేన్ విలియంసన్, సౌతాఫ్రికా20 లీగ్‌లో దర్బన్ సూపర్ జెయింట్స్ టీమ్ తరుపున ఆడుతున్నాడు. ఈ టీమ్‌లో సభ్యుడిగా ఉన్న హెన్రిచ్ క్లాసిన్, కేన్ విలియంసన్‌ని ఇంటర్వ్యూ చేశాడు. 'నీకు బాగా నచ్చిన, ఇష్టమైన నిక్ నేమ్ ఏంటి?' అని కేన్ విలియంసన్‌ని ప్రశ్నించాడు హెన్రీచ్ క్లాసిన్.. దానికి కేన్ విలియంసన్... 'నేను ఇండియాలో ఐపీఎల్ ఆడేటప్పుడు అందరూ నన్ను కేన్ మామ, కేన్ మామ అని పిలిచేవాళ్లు. అప్పట్లో నాకు దాని అర్థం ఏంటో తెలుసుకోవడానికి కొంత సమయం పట్టింది. కానీ ఓ ప్లేయర్‌ని సొంత మనిషిలా అనుకుంటున్నారని తెలిశాక ఆ నిక్ నేమ్ నాకు చాలా నచ్చింది..' అంటూ చెప్పుకొచ్చాడు... హెన్రిచ్ క్లాసిన్, ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్ తరుపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.23 కోట్లకు రిటైన్ చేసుకుంది సన్‌రైజర్స్ హైదరాబాద్. ఐపీఎల్ 2025 రిటెన్షన్స్‌లో అత్యధిక ధర దక్కించుకున్న ప్లేయర్‌గా నిలిచాడు హెన్రిచ్ క్లాసిన్.. సౌతాఫ్రికా20 2025 సీజన్‌లో ఎంఐ కేప్ టౌన్ జట్టు ఫైనల్ చేరింది. పరల్ రాయల్స్, సన్‌రైజర్స్ ఈస్టరన్ కేప్ జట్ల మధ్య జరిగే రెండో క్వాలిఫైయర్‌లో గెలిచిన జట్టు, ఎంఐ కేప్ టౌన్‌తో ఫిబ్రవరి 8న ఫైనల్ మ్యాచ్ ఆడుతుంది. గత రెండు సీజన్లలో ఎస్ఏ20 టైటిల్‌ని సన్‌రైజర్స్ ఈస్టరన్ కేప్ గెలిచిన విషయం తెలిసిందే.



# తొలి వన్డేలో నువ్వు ఆడుతున్నవ్

● శ్రేయస్‌కు సడెన్‌గా రోహిత్ కాల్..

ఇంగ్లాండ్ తో జరిగిన తొలి వన్డేలో నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు దిగి భారత జట్టు విజయంలో శ్రేయస్ అయ్యర్ కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అయితే నిజానికి తనను ఈ మ్యాచ్ లో ఆడే అవకాశం చాలా లక్కీగా వచ్చిందని చెప్పాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గాయపడటంతో కెప్టెన్ రోహిత్ శర్మ.. తొలివన్డేకు సిద్ధంగా ఉండమని చెప్పాడని వివరించాడు. అది చాలా సరదాగా జరిగిందని మురిసిపోతూ శ్రేయస్ చెప్పాడు. నిజానికి తొలి వన్డే ముందు రోజు రాత్రి, ఎలాగూ తను తుదిజట్టులో లేనని తెలిసి, మూవీ చూడటంలో శ్రేయస్ మునిగి పోయాడట. ఆ సమయంలో సడెన్ గా రోహిత్ కాల్ చేసి, కోహ్లీ మోకాలిలో వాపు వచ్చిందని, అతను గాయపడటంతో, తొలి వన్డేలో నువ్వు ఆడుతున్నట్లు చెప్పినట్లు పేర్కొన్నాడు. దీంతో వెంటనే టీవీ కట్టేసిన శ్రేయస్ తర్వాతి రోజు మ్యాచ్ కు సిద్ధమయ్యాడు. ఇది చాలా ఫన్నీగా జరిగిందని పేర్కొన్నాడు. ఇలాగే గతేడాది కూడా ఒక సన్నివేశం జరిగిందని గుర్తు చేశాడు. గాయం కారణంగా తనకు విశ్రాంతినిస్తే తన స్థానంలో వచ్చిన ప్లేయర్ సెంచరీ చేశాడని పేర్కొన్నాడు. ఇక తొలి వన్డేలో శ్రేయస్ బ్యాటింగ్ కు దిగినప్పుడు ఇండియా కాస్త ఒత్తిడిలో ఉంది. అప్పటికే ఓపెనర్లు యశస్వీ జైస్వాల్, రోహిత్ శర్మ వికెట్లు కోల్పోవడంతో 19/2తో తీవ్రమైన ఒత్తిడిలో నిలిచింది. ఈ దశలో మరో వికెట్ పడిపోతే, ఇంగ్లాండ్ చేతుల్లోకి మ్యాచ్ వచ్చేదే. అయితే ఈ దశలో బ్యాటింగ్ కు దిగిన శ్రేయస్.. ఉగ్రరూపం దాల్చాడు. రావడం రావడంతోనే ఇంగ్లాండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. రెండు సిక్సర్లు, తొమ్మిది ఫోర్లతో మెరుపు వేగంతో అర్ధ సెంచరీ సాధించాడు. ఈక్రమంలో 30 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్ గా 59 పరుగులు చేసి జట్టును కాస్త సురక్షిత పరిస్థితుల్లో నిలిపాడు. తన ఇన్నింగ్స్ పై ఆనందం వ్యక్తం చేశాడు. సహజ శైలిలో ఆడుతూ, బంతిని గ్యాపులోకి పంపించానని పేర్కొన్నాడు. మరోవైపు ఇంగ్లాండ్ జట్టులో 140ం వేగంతో బంతులు విసిరే బౌలర్లు ఉన్నారని, అందుకే కాస్త జాగ్రత్తగా ఆడినట్లు పేర్కొన్నారు. ఇక దేశవాళీల్లో ఆడటం తన ఆటతీరును మెరుగుపర్చిందని పేర్కొన్నాడు. గతేడాది మొత్తం దేశవాళీల్లో ఆడటంతో ఫిట్ నెస్ తో పాటు అప్రోచ్ మారిందని చెప్పుకొచ్చాడు. నెట్ లో కూడా కఠోర శ్రమ చేయడం పనికొచ్చిందని వ్యాఖ్యానించాడు. ఇక తొలి వన్డేలో ఇంగ్లాండ్ కు శుభారంభం లభించినా యూజ్ చేసుకోలేకపోయింది. ఓపెనర్లు బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ ధాటిగా ఆడటంతో ఒక దశలో 75/0తో నిలిచింది. ఈ దశలో సాల్ట్ ను శ్రేయస్ రనౌట్ చేయడం మ్యాచ్ ను మలుపు తిప్పింది. ఆ తర్వాత వరుస విరామాల్లో భారత పేసర్లు వికెట్లు తీయ డంతో మ్యాచ్ ఇండియా చేతుల్లోకి వచ్చింది. అయితే తను రనౌట్ గురించి ఆలోచించలేదని తెలిపాడు. సాల్ట్ కొట్టిన బంతిని బౌండరీకి వెళ్లకుండా అడ్డుకుని, వెంటనే కీపర్ వైపు బంతిని విసిరానని పేర్కొన్నాడు. అయితే మూడో పరుగుకు ప్రయత్నించి అయ్యర్ త్రోకు సాల్ట్ రనౌటయ్యాడు. అక్కడి నుంచి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ కుదుపునకు గురై, కేవలం 248 పరుగులకే ఆలౌటైంది. భారత్ టార్గెట్ ను 38.4 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. వన్ డౌన్ బ్యాటర్ శుభమాన్ గిల్ (87) తుదికంటా నిలిచి జట్టును విజయం దిశగా నడిపించాడు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్ లో 1–0తో ఇండియా ఆధిక్యంలో ఉంది. తర్వాత వన్డే ఈనెల 9న కటక్ లో జరుగుతుంది.

# శ్రేయస్ అయ్యర్‌ను ఎలా బెంచ్‌కు పరిమితం చేస్తారు?

● సెకండ్ డౌన్‌లో ఎవరొస్తారు?

● ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు

ఇంగ్లాండ్ తో తొలి వన్డే మ్యాచ్ లో టీమిండియా ఘన విజయం సాధించడంలో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ కీలకంగా వ్యహరించారు. అయితే వీరిలో శ్రేయస్ అయ్యర్.. విరాట్ కోహ్లీ కి మోకాలి వాపు కారణంగా తుది జట్టులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండో వన్డే కోసం విరాట్ రెడీ అవ్వడంతో మళ్లీ అయ్యర్ ను పక్కన పెట్టనున్నారని తెలిసింది. ఈ నేపథ్యంలో స్పందించిన పలువురు మాజీ క్రికెటర్లు.. ఇది సరైన తీరు కాదని విమర్శిస్తున్నారు. "శ్రేయస్ అయ్యర్ తన స్థానంపై గురించి చేసిన వ్యాఖ్యలను తీసుకోవాడనికి ప్రయత్నిస్తున్నాను. కోహ్లీ ఫిట్‌గా లేదని శ్రేయస్ అయ్యర్ కు ఛాన్స్ వచ్చింది. అయితే, వన్డే వరల్డ్ కప్‌లో నాలుగో స్థానంలో దిగి 500కు పైగా పరుగులు చేసిన తొలి టీమిండియా బ్యాటర్ అతడు. అలాంటోడిని ఎలా బెంచ్‌కు పరిమితం చేస్తారు? ఒకవేళ అతడు ఆడకపోతే సెకండ్ డౌన్‌లో ఎవరొస్తారు? విరాట్ కోహ్లీ ఏమైనా ఆడతాడా? లేదంటే గిల్‌ను నాలుగో స్థానంలోకి పంపిస్తారా?" అంటూ ఆకాశ్ చోప్రా ప్రశ్నించాడు. "జహీర్ ఖాన్ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరూ శ్రేయస్ ఇన్నింగ్స్ గురించి చర్చిస్తున్నారు. కానీ నిజానికి అతడు ఎదురుదాడి చేసిన తీరు అద్భుతం. అయ్యర్ క్రీజులోకి వచ్చే సమయానికి.. భారత జట్టు రెండు వికెట్లను కోల్పో యింది. అలాంటి సమయంలో ఎవరైనా క్రీజులోకి వస్తే కాస్త నెమ్మదిగా ఆడుతుంటారు. కానీ, శ్రేయస్ అలా చేయలేదు. అతడి ఆత్మవిశ్వాసం అద్భుతం. ప్రత్యర్థిపై దూకుడుగా ఆడాడు. అస్సలు వెనకడుగు వేసేదే లేదంటూ దూసుకుళ్లాడు. జట్టు విజయం సాధించడానికి కారణం గిల్, అయ్యర్ భాగస్వామ్యం. కాబట్టి సూపర్ ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌ను పక్కనపెట్టడం కరెక్ట్ కాదు" అని జహీర్ పేర్కొన్నాడు.



# ఫోన్ పోగొట్టుకున్న పాక్ క్రికెటర్ బాబర్ అజామ్



పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరి 19నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ ఐసీసీ టోర్నీ కోసం అన్ని జట్లూ ముమ్మరంగా సిద్ధమవుతున్నాయి. ఆతిథ్య పాకిస్థాన్ జట్టు కూడా ప్రాక్టీస్?లో బిజీగా ఉంది. ఈ క్రమంలో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ బాబర్ అజామ్?కు చేదు అనుభవం ఎదురైంది. ఇంతకీ ఏం జరిగిందంటే? బాబర్ అజామ్ ఫోన్ పోయింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా అతడు వెల్లడించాడు. "నా ఫోన్ పోయింది. కాంటాక్ట్స్ కూడా పోయాయి. ఫోన్ దొరికిన తర్వాత అందరికీ మళ్లీ అందుబాటులోకి వస్తాను" అంటూ బాబర్ ట్వీట్ చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నద్ధమవుతున్న సమయం లో బాబర్ అజామ్?కు ఈ షాక్ తగిలింది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బాబర్ సహా పాకిస్థాన్ జట్టు సన్నద్ధ మవుతోంది. లాహోర్?లో వార్మప్ మ్యాచ్?లు ఆడుతోంది. కాగా, ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సౌతాఫ్రికా, కివీస్?తో కలిసి ముక్కోణపు సిరీస్?లో పాక్ ఆడనుంది. ఈ సిరీస్ ఫిబ్రవరి 8 నుంచి లాహోర్‌లో ప్రారంభం కానుంది. ఈ సిరీస్?లోనూ రాణించాలని పాక్ ప్లేయర్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ బాబర్ అజామ్?కు చాలా కీలకం. ఇటీవల కాలంలో బాబర్ వరుసగా విఫలమవుతున్నాడు. గత నెలలో సౌతాఫ్రికాతో జరిగిన టెస్టుల్లో మూడు హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించి జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకోవాలని బాబర్ యోచిస్తున్నారు. ఇందుకోసం తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ప్రతిష్టాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి సమయం దగ్గర పడుతోంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం అవ్వనుంది. ఇప్పటికే అన్ని దేశాలు తమ జట్లను ప్రకటించేశాయి. ఫిబ్రవరి 11 వరకు టీమ్ లలో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి అవకాశం ఉంది. మరోవైపు, ఈ టోర్నీలో భారత్ మ్యాచ్ లన్నీ దుబాయ్?లోనే జరగనున్నాయి. భారత్ ముందంజ వేస్తే తొలి సెమీఫైనల్ కూడా దుబాయ్?లోనే జరగనుంది. అందులోనూ గెలిస్తే ఫైనల్ కూడా అక్కడే జరుగుతుంది. కాగా, ఫిబ్రవరి 23న భారత్– పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది.

శనివారం, 08 ఫిబ్రవరి 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం





# ఆయన లేకపోతే తండేల్‌లే లేదు

అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం ‘తండేల్’. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది ‘తండేల్’ కథ. ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. సెంకడాఫ్‌లో సినిమా కాస్తా స్లో ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే చివర 20 నిమిషాల సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు చందు మొండేటి.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు. ఈ తండేల్ మూవీకి దేవిశ్రీ సాంగ్స్ బ్యాక్ బోన్‌గా నిలిచారు.ఈ మధ్య కాలంలో దేవిశ్రీ ఇచ్చిన బెస్ట్ సినిమా ఇదే. పుష్ప-2ను మించిన మ్యూజిక్ ఈ తండేల్‌కు దేవీ శ్రీ అందించాడు.ఈ సినిమా విడుదలకు ముందు వరకు దేవి శ్రీ ప్రసాద్‌పై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఈ సినిమాకు ఎందుకు దేవి శ్రీ ప్రసాద్‌ను తీసుకున్నారనే కామెంట్స్ తెర మీదకు వచ్చాయి. అయితే ప్రేమకథలకు దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చే మ్యూజిక్ మరో లేవల్లో ఉంటుందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. దీంతో దేవిశ్రీ అందించిన మ్యూజిక్ వేరే లెవల్‌లో ఉందని ఆయన లేకుంటే సినిమానే లేదని పలువురు పేర్కొంటున్నారు.

# అందాలతో వేడెక్కిస్తున్న మాళవిక శర్మ



మాళవిక శర్మ అంటే తెలియని సినీ అభిమాని ఉండరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ, తన గ్లామర్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ అమ్మడు. మాళవిక శర్మ 1999 జనవరి 26న ముంబైలో జన్మించింది. ఆమె న్యాయవాది కూడా. ఆమె రిజ్వీ లా కాలేజీ నుండి క్రిమినాలజీలో స్పెషలైజేషన్‌తో బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందింది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మాళవిక శర్మ, ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మాళవిక శర్మ ప్రధానంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఆమె 2018 లో రవితేజతో కలిసి “నేల టిక్కెట్” చిత్రంలో నటించడం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆమె “రెడ్” ,”కాఫీ విత్ కాదల్” ,’హరోం హర , భీమా వంటి చిత్రాలలో నటించింది.అయితే ఈ సినిమాలు బాక్సాఫీస్ పెద్దగా విజయాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో మాళవిక శర్మ కెరీర్ అనుకున్నంతస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. మాళవిక శర్మ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటుంది.మాళవిక శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తన అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత విషయాలతో పాటు, తన సినిమా విషయాలను సైతం అభిమానులతో సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంది. తన లేటెస్ట్ ఫొటోలను సైతం అభిమానులకు షేర్ చేస్తుంటుంది. తాజాగా మాళవిక శర్మ తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మరోసారి తనదైన హాట్‌నెస్ అభిమానులకు కిక్ ఇచ్చింది. బ్లూ కలర్ ఔట్ ఫిట్‌లో కనిపించి అదరగొట్టింది. లోపల్ బ్రా లేకుండా షట్ ఓపెన్ చేసి మరి తన అందాలను చూపించింది. ఈ ఫొటోలపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. పరఫెక్ట్ ఫిగర్ అని కొందరు కామెంట్స్ చేస్తుంటే, అన్ని మాకే చూపిస్తే రేపు పెళ్లి అయిన తర్వాత నీ భర్తకు ఏం చూపిస్తావు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మాళవిక శర్మ బ్రాలెస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.


# ఇక తెరపైకి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ



నందమూరి బాలకృష్ణ వరుసగా సినిమాలు చేస్తూనే మొన్నటివరకు అన్ స్టాపబుల్ షో చేశారు. దీంతోపాటు తన తనయుడు మోక్షజ్ఞను వెండితెరకు పరిచయం చేసే పనుల్లో బిజీగా ఉన్నారు. పద్మభూషణ్ అవార్డు అందుకున్న తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఉన్న బాలయ్య తన కొడుకును స్టార్ హీరోగా తీర్చిదిద్దాలంటే తొలి సినిమాగా ఎటువంటి నిర్ణయం తీసుకోవాలనే యోచనలో ఉన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రయత్నంలో వర్మ ప్రశాంత్ వర్మతో సినిమా అని వార్తలు వచ్చినప్పటికీ అతను డబ్బులు భారీగా డిమాండ్ చేశాడని, తన అసిస్టెంట్ తో సినిమా చేయిస్తానని, తాను దర్శకత్వం వహించనని, కథను మాత్రమే ఇస్తానని... ఇలా అనేక రకాలుగా వ్యవహరించడంతో అతనిపై బాలయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి రెండు పీకినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సినిమాకు సంబంధించిన అప్ డేట్ తాజాగా వచ్చింది. ప్రీ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తిచేసుకొని త్వరలోనే సెట్స్ పైకి అడుగుపెట్టబోతోంది. ప్రశాంత్ వర్మ ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని దర్శకత్వం వహించనున్నారని, బాలయ్య తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడాలనే ప్రయత్నాల్లో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు నిర్మాత ఎవరు అనేది ఇంకా ఖరారు కాలేదు. ఆమె అయితే మోక్షజ్ఞ సరసన బాగుంటుందంటున్నారు మోక్షజ్ఞ సరసన హీరోయిన్ గా శ్రీలీల నటిస్తుందని గతంలో వార్తలు వచ్చాయి. అయితే శ్రీలీల వద్దని, మీనాక్షి చౌదరి అయితే బాగుంటుందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. గోట్, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో బ్లాక్ బస్టర్లను అందుకుందని, తను మోక్షజ్ఞ సరసన హీరోయిన్ అయితే వీరిద్దరి కాంబినేషన్ అదిరిపోతుందని అంటున్నారు. దీనికి సంబంధించిన ఓ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరలవుతోంది. చాలామంది అభిమానులు మాత్రం హీరోయిన్ గా మీనాక్షి చౌదరినే ఖరారు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సినిమా తర్వాత రెండో సినిమాను కూడా బాలయ్య సిద్ధం చేసివుంచారు. అయితే దర్శకుడెవరనేది ఖరారు కాలేదు. వెంకీ అట్లూరి లేదంటే మాస్ సినిమా చేయించాలనుకుంటే బోయపాటి శ్రీనుతో చేయించే అవకాశం ఉందంటున్నారు.

# సమంత చాలా దురదుష్ట వంతురాలు : శోభిత

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం గీత ఆర్ట్స్ బ్యానరులో అల్లు అరవింద్ భారీ బడ్జెట్ తో నిర్మించిన తండేల్ సినిమా థియేటర్లలో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఈ సినిమా గురించి అక్కినేని కొత్త కోడలు శోభిత ధూళిపాళ సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టింది. ఈ సినిమా కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని, థియేటర్లలో ఈ సినిమా కచ్చితంగా చూస్తానని చెప్పింది. నాగచైతన్య-సాయిపల్లవి ప్రేమకథను వెండితెరపై చూసి ఆస్వాదిస్తానని ఆ పోస్ట్ లో పేర్కొంది. ఈ సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు నాగచైతన్య తండేల్ పైనే దృష్టి పెట్టారని, ఇప్పటివరకు తాను నాగచైతన్యను గడ్డంతో చూసి విసుగెత్తిందని, ఇకనైనా గడ్డం తీయి సామీ.. నీ ముఖం దర్శనం చేసుకుంటాను అంటూ రాసుకొచ్చింది. తేండల్ చిత్రంలోని అసాధారణమైన ప్రేమ కథను అందరూ చూసేవారు తాను ఎదురుచూడని, విడుదల రోజే చూసేస్తానని చెప్పింది. అయితే ఒకనొక సందర్భంలో సమంత చాలా దురదృష్టవంతురాలు అని శోభిత చేసిన వ్యాఖ్యలు వైరలవుతున్నాయి. వివాహమై రెండు నెలలవుతోంది. కొత్త కోడలుగా అక్కినేని కుటంబంలో మంచిపేరు తెచ్చుకుంది. వివాహమైన తర్వాత ఇటీవలే తొలిసారిగా ఈ జంట బయట దర్శనమిచ్చింది. నాగచైతన్య-శోభిత చాలా సంతోషంగా ఉన్నారని దీన్నిబట్టి అర్థమవుతోందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అక్కినేని లాంటి పెద్ద కుటుబంలోకి కోడలిగా అవకాశం వస్తే సమంత చాలా దురదృష్టవంతురాలై దాన్ని పోగొట్టుకుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేశమైనప్పటికీ శోభిత ధూళిపాళ చాలా అదృష్టవంతురాలంటున్నారు. నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అల్లు అర్జున్ హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అభిమానులు భారీ స్థాయిలో వస్తే తొక్కిసలాట జరుగుతుందనే ఉద్దేశంతో ఆయన రాలేదంటున్నారు.



# లైగన్‌లో అనవసరంగా నటించా : అనన్య పాండే

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్ ‘లైగర్’. ఆ సినిమా ప్రస్తావన తీసుకురావడానికి కూడా అందులో నటించిన నటులు, టెక్నీషియన్స్ సాహసం చేయరు. భారతీయ సినిమా చరిత్రలో మోస్ట్ ట్రోలింగ్ కు గురైన సినిమా ఇది. కాగా ఈ సినిమాతో బాలీవుడ్ యాక్ట్రెస్ అనన్య పాండే తెలుగులో డెబ్యూ చేసింది. ఇది ఆమె ఫస్ట్ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్. ఈ సినిమా ప్రమోషన్స్ లో విజయ్, అనన్యల మధ్య కెమిస్ట్రీ చూసి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అంతా షాక్ అయ్యింది. కానీ.. ఈ సినిమా గురించి ఆమె చేసిన కామెంట్స్ ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇంతకు ఏం జరిగిందంటే..అనన్య పాండే నెపో బేబీ అని ఇండస్ట్రీలోకి రాగానే చాలా విమర్శలను ఎదురుకుంది. కెరీర్ ఆరంభంలో ఆమె స్టోరీ సెలెక్షన్ బెడిసికొట్టడంతో సినీ అభిమానులు రెచ్చిపోయి మరి ట్రోలింగ్ చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. లైగర్ మరో ఎత్తు.. భారీ అంచనాల మధ్య పూరి జగన్నాధ్ తెరకెక్కించిన ఈ సినిమాకు కరణ్ జోహార్, ఛార్మి నిర్మాతలుగా వ్యవహరించారు. హాలీవుడ్ తోప్ మైక్ టైసన్ నటించాడు. కానీ.. కథ, కథనం, నటన అన్ని తేలిపోయాయి. దీంతో సినిమా అట్టర్ ఫ్లాప్ గా నిలిచింది. తాజాగా అనన్య పాండే తండ్రి, బాలీవుడ్ నటుడు చంకీ పాండే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ”అనన్యకు ఈ సినిమా ఆఫర్ వచ్చినప్పుడు అసౌకర్యంగా ఫీలైంది. ఆ పాత్రకు తాను సెట్ కానని, చిన్న పిల్లలా కనిపిస్తానని భావించింది. కన్ఫ్యూజన్ లో ఉండిపోయింది. నా దగ్గరకు వచ్చి ‘పాపా.. ఈ పాత్ర చేయడానికి నేను చాలా చిన్నదాన్ని’ అని అంది. కానీ ఈ సినిమా చేయమని నేను చెప్పాను. ఇది పెద్ద కమర్షియల్ సినిమా అని, సక్సెస్ అయితే మంచి పేరొస్తుందని ఒప్పించాను” అని అన్నారు. అంతకు ముందు ఓ షోలో అనన్య కూడా మాట్లాడుతూ.. పేరెంట్స్ చెప్పడంతోనే ఈ సినిమా చేశాను అంది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమా ఫ్లాప్ కావడంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. హిట్ అయ్యుంటే వేరేలా చెప్పుకునేవారని అభిప్రాయాలని వ్యక్తపరుస్తున్నారు. కాగా అనన్య పాండే ఈ ఏడాది నెట్‌ఫ్లిక్స్‌లో కంట్రోల్ అనే అద్భుతమైన సినిమాతో ముందుకు వచ్చింది. దీనికి విమర్శకుల నుండి ప్రశంసల జల్లు కురిసింది.

# పెళ్లి చేసుకోకండి : థమన్



ఇప్పుడే సినిమాకు విన్నా.. సంగీత దర్శకుడు తమన్ పేరే వినబడుతోంది. మ్యాగ్జిమమ్ స్టార్ హీరోలందరి చిత్రాలకు తమన్ వాయిస్తున్నాడు. అంత బిజీగా ఉన్నా కూడా ఎప్పుడూ వర్క్ టెన్షన్‌ని తన ఫేస్‌లో కనబడనివ్వకుండా.. నవ్వుతూ ఉండే తమన్ తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో లైఫ్ స్టైల్, స్ట్రెస్ గురించి మాట్లాడాడు. అలాగే నేటి తరం గురించి మాట్లాడుతూ.. సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. తమన్ మాట్లాడుతూ.. ‘ఇప్పుడు అమ్మాయిలు ఇండిపెండెట్ అయ్యారు.. ఒకరి మీద వాళ్లు బతకాలని అనుకోవడం లేదు.. సోషల్ మీడియా ప్రభావం ఎక్కువైంది.. ఇన్‌స్టాగ్రాం వాడకం ఎక్కువైంది.. జనాల మైండ్ సెట్ మారింది.. కలిసి ఉండే ఆలోచనాధోరణి మారిపోయింది.. పెళ్లి చేసుకున్నా కూడా వెంటనే విడిపోతోన్నారు.. అందుకే నేను ఈ పెళ్లిళ్లు ఇప్పుడు వేస్ట్ అంటున్నాను.. నన్ను ఎవరైనా సలహా అడిగితే మాత్రం పెళ్లి వద్దు అనే అంటాను’ అని చెప్పుకొచ్చాడు.మరోవైపు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి క్యాంపులకు తల సేమియా వ్యాధి గ్రస్తుల చికిత్స కోసం తమన్ ఫండ్ రైజింగ్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 15న విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో తమన్ మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహించనున్నాడు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించిన ఆయన మాట్లాడుతూ.. “లైఫ్ లో దేన్నైనా నిలబెట్టవచ్చు. ట్రస్ట్ ను నిలబెట్టడం చాలా కష్టం. ఎన్టీఆర్ గారు చంద్రబాబు గారు ఎంతోమందికి స్ఫూర్తివంతులు. వారు స్థాపించిన ట్రస్ట్ కార్యక్రమంలో నేను పార్టిసిపేట్ చేయడం గర్వంగా ఉంది. చంద్రబాబు నాయుడు గారి చేసిన అభివృద్ధి ఏంటో మనం చూశాం. ఫిబ్రవరి 15న విజయవాడ లో జరిగే ఈవెంట్ లో ఎన్టీఆర్ గారి ఉత్తమ పాటలు ఉంటాయి. మా టీమ్ మెంబర్స్ ప్రిపేర్ అవుతున్నాం” అని తమన్ అన్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656